ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543

ఉదయం

TELEPHONE : 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 174 విజయవాడ, డిసెంబర్ 26, 1968 గురువారం 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	షెడ్యూల్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

యాజమాన్య సేవలో మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 334 విజయవాడ-2.

మూర్తీభవించిన క్షమ

సిడ్నీ, డిసెంబర్ 25— తన భర్తను వధించి, భుజించిన ఆటవికుల పట్ల తనకు ఎలాంటి ద్వేషం లేదని శ్రీమతి పాట్రిసియా దేవ్ ఇక్కడ అన్నారు. ఆమె, ఆమె భర్త న్యూగినీలోని ఆటవికులకు సేవ చేస్తూ వుండగా, ఆ మహావాద్యుని ఆ నరమాంస భక్షకులు అనుమానించి బాణాలు వేసి చంపి, ఆ శవాన్ని భక్షించారు. పాపం, వారేమి చేస్తున్నారో వారికి తెలియదు''దని, అందువల్ల తాను భర్త మరణానంతరం కూడా కొంతకాలం అక్కడ వుండి వారికి సేవ చేశానని శ్రీమతి దేవ్ అన్నది.

సురక్షితంగా అపోలో తిరుగు ప్రయాణం

చంద్రుని కక్ష్య నుంచి జయప్రదంగా వెలుపలికి రాక

రోదసీయానంలో అమెరికా సాధించిన మరొక మహత్తర విజయం

భూమండలవాసులకు గగన విజేతల క్రిస్మస్ శుభాకాంక్షలు

కేప్‌కెనెడీ, డిసెంబర్ 25—

క్రిస్మస్ పర్వదినం వేడుకగా చంద్రమండలం ప్రదక్షిణంచేసి, గ్రహాంతర యానంలో దేదీప్యమానమైన నూతనాధ్యాయాన్ని సృష్టించిన అపోలో-8 యాత్రికులు ఫ్రాంక్ బోర్మన్, జేమ్స్ లోవెల్, విలియం యాండర్స్ నేడు తమ రాకెట్ ఇంజన్‌ను విజయవంతంగా ప్రయోగించుకొని, గృహాభిముఖులైనారు.

ప్రపంచంలో విజ్ఞాన శాస్త్రవేత్తలకు, ప్రగతి కాముకులకు విస్మయ సంభ్రమాశ్చర్యాలు కలిగించే విధంగా అమెరికన్ గగన వీరులు సాధించిన మహత్తర విజయాలలో ఇది మరొకటి.

అపోలో యాత్రికులు మువ్వురు చంద్రమండలం కక్ష్యలో మొత్తం 20 గంటలు గడిపారు. అరవై మైళ్ళలోపుగానే గల దూరంలోకి వెళ్ళి చంద్రోపరితలాన్ని కళ్ళార చూచిన తొలి మానవులు వీరే.

వారు విజయవంతంగా ప్రయోగించిన 20,500 పౌనుల బోడనళ కిగల రాకెట్ ఇంజన్ చంద్రుని ఇనుప కొగిలినుంచి అపోలో నౌకను విముక్తి కావించి. మాతృస్థానానికి సురక్షితంగా తగిన వేగంతో ఎడమవించే మార్గంలో పుంచగల్గింది.

చంద్రమండలం విచిత్రాంధకారమయమైన భాగంలో వున్నప్పుడు అపోలో యాత్రికులు ఇట్టి అత్యంత విషమమైన విన్యాసాన్ని నిర్వర్తింపగలిగారు అ సమయంలో భూతల కేంద్రాలతో వారికి గల సంబంధాలు కూడా నిర్జీవమై వున్నాయి. చంద్రమండలం నుంచి 63.2 మైళ్ళదూరంలోని 68.8 మైళ్ళ లోపున గల కక్ష్యలో అపోలో నౌక పరిభ్రమణం కావిస్తున్నది.

భూమినుంచి 69 గంటల జైత్రయాత్ర సాగించిన తర్వాత అపోలో నౌకను విన్న ఉదయం ఇదే రాకెట్ ఇంజన్ విజయవంతంగా చంద్రమండలం కక్ష్యలో పెట్టగలిగింది. అదే కనుక దురదృష్టవశాత్తు నేడు విఫలమై వున్నట్టయితే, ముగ్గురు అపోలో యాత్రికులు చంద్రమండలం కక్ష్య ఇనుప కొగిలిలోనే చిక్కుకొనిపోయి ప్రాణవాయువు అయిపోగానే దుర్మరణం పాలై వుండేవారు.

ఇక అంతా సవ్యంగా జరిగితే అపోలో యాత్రికులు శుక్రవారం రాత్రి 9.21 గంటలకు హవాయికి దక్షిణంగా పసిఫిక్ సముద్రంలో దిగుతారు.

రోదసీ నౌకతో వార్తా సంబంధాలు తిరిగి నెలకొన్నాయి. రాకెట్ ఇంజన్ విజయవంతంగా పని చేసిందన్న వార్త విని, హౌస్టన్‌లోని ఫ్లయిట్ కంట్రోల్ రూంలో సంభ్రమ ఆందోళనవేదన పూరిత హృదయాలు వున్న యాత్రా నిర్వాహకులు హర్షాతిశయంతో పులకితాంగులైనారు.

అపోలో తిరుగు ప్రయాణం ఆరంభమైనప్పుడు చంద్రుడు భూమండలం నుంచి సుమారు 2,32,000 మైళ్ళలో వున్నాడు.

రోదసీనౌక తిరుగు ప్రయాణం చేయునప్పుడు ముక్కుసూటిగా ప్రయాణం చేయదు. అందుచేత అది ఇంత దూరాన్ని తిరిగి ప్రయాణం చేయడం ఏ మాత్రం కష్టం కాదోదు.

తిరుగు ప్రయాణమైన అపోలో నౌకతో సంధాన సంబంధాలు తిరిగి ఏర్పడినపుడు ఆస్ట్రేలియాలోని హనీపక్లై కేంద్రం ద్వారా సర్యూట్లమీద పెద్ద రణగొణధ్వని వినవచ్చింది.

ఏమైనప్పటికీ, రోదసి అధికారులు అంతా దాదాపు అనుకొన్నవిధంగా జరుగుతున్నదని ప్రకటించారు. రాకెట్ పని చేసిన తీర్పువల్ల ఇక్కడ శాస్త్రజ్ఞులు సంతృప్తి పడినట్లు ప్రకటించారు.

వార్తా సంబంధాల బ్లాకవుట్ నుంచి విముక్తం కాగానే అపోలో యాత్రికులు చెప్పిన తొలిమాటలు ఇవి.

"ఇదిగో క్రిస్మస్ శాంత వస్తున్నాడు. ఇదిగో క్రిస్మస్ శాంత వస్తున్నాడు."

రోదసీ నౌక చీకటి వైపునుంచి బయల్పడగానే ఆటోమాటిక్ టెలిమిటరీ సంబంధాలు ఏర్పడ్డాయి. అయితే గగన వీరులు తమ రాకెట్ ఇంజన్ ప్రేలుడు ఫలితాలను తెలియజేయడానికి కొన్ని నిమిషాలు పట్టింది.

రోదసీ యాత్రికుల క్రిస్మస్ సందేశం

మాతృగ్రహానికి తిరుగు ప్రయాణం అయ్యేముందు నేటి ఉదయం చంద్రమండల యాత్రికులు భూమండల వాసులకు క్రిస్మస్ సందేశం పంపారు. వారు పవిత్ర గ్రంథంలోని అమూల్య వచనాలను ఉదహరిస్తూ తమ సందేశంలో ఇలా పేర్కొన్నారు:

"గుడ్‌నైట్, గుడ్‌లక్, మెర్రీక్రిస్మస్. మంగళదాయకమైన భూలోక వాసులందరికి —అందరికి— ఇవే మా శుభాకాంక్షలు."

రాకెట్ ఇంజన్ తిరుగు ప్రయాణంలో పని చేసినతీరును తాము పరిశీలిస్తున్నామని, క్షుణ్ణంగా దాన్ని అవగాహన చేసుకొన్న తర్వాతనే ఫలితాలపై తుది నిర్ణయాలను వెల్లడించగలమని మిషన్ కంట్రోల్లు చెప్పారు.

(మిగతా 4వ పేజీలో)

చంద్రోపరితలంపై భానోదయం ఎలా వుంటుంది?

కేప్‌కెనెడీ, డిసెంబర్ 25—అపోలో-8 రోదసీ నౌకలోని గగనవిజేతలు తమ జీవిత కాలంలో భూతలిపై వక్కించిన వేలాది సూర్యోదయాలు విన్నమైన, మనోహరమైన దేదీప్యమానంగా వెలుగొందే ప్రభాతాన్ని తలికించారు

సూర్యోదయానికి రెండు నిమిషాల ముందు జేమ్స్ లోవెల్ ఆ సుందర, దృశ్యాన్ని ఆవిష్కరిస్తూ, దిక్చక్రం దివ్యతేజస్సుతో వెలుగొంద నారంభించింది అని ఆయన అన్నారు.

అదొక మనోజ్ఞమైన ధవళ కాంతి, అర్ధచంద్రాకృతిలో వుంది. భూతలిపై భానోదయ వేళలో చూసే దృశ్యానికి, చంద్రమండలం ఉపరితలానికి 60 మైళ్ళ ఎత్తున వుండి తికించే సూర్యోదయానికి ఎంతో వ్యత్యాసం వుంది.

సూర్యుడు దిగంతాల అంచులనుంచి పైకివచ్చేముందు లోవెల్ ఆ దృశ్యాన్ని వర్ణిస్తూ "ఆ చక్కనుంచి సుస్పష్టమైన కిరణాలు వస్తున్నట్టు కన్పిస్తున్నది. సూర్యుడు పైకివచ్చే కేంద్ర భాగం నుంచి ధవళ కాంతులు వెలువడుతున్నాయి"అని అన్నారు.

భానోదయ సుందర దృశ్యం ఈ విధంగా వుంటుందని తాము భావించలేదని లోవెల్ అన్నారు.

సూర్యోదయం తరువాత నక్షత్ర రాశి మిణుకు మిణుకుమంటూ వుండేది. ఇతర విశేషాలు తెలియజేయాలని భూతల కేంద్రం వారిని కోరింది.

అయితే, ఆ రహస్యాలను వెల్లడించ సంకల్పంచలేదని లోవెల్ బదులు చెప్పారు. తాను గ్రంథం వ్రాయ సంకల్పించినట్టు తెలిపారు.

సూర్యోదయ వేళలో "అంతా పొగమంచులో సూర్యకిరణాలు తెల్లని కాంతిరేఖలను ప్రసరిస్తున్నాయి. సూర్యుడు వున్న కేంద్ర స్థానంలో దట్టమైన కాంతిపుంజం వుంటుంది. పోనుపోను కాంతిరేఖలు కాంతిహీనంగా పొగమంచు తెరలలో మిళితమై వున్నట్టుగోచరిస్తాయి."

సాలుగవ ప్రణాళికలో కాకిరాయి ఎగుమతి

సాలీనా 290 లక్షల టన్నుల మేరకు వుండాలని ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 25—

కాకిరాయి ఎగుమతుల లక్ష్యం నాలుగవ ప్రణాళికాంతానికి సాలీనా 290 లక్షల టన్నులుగా ప్రభుత్వం నిర్ణయించింది.

సమగ్రమైన పథకం ద్వారా గనుల సాధించాలని సంకల్పించడం జరిగింది. త్రవ్వకం, రవాణా సౌకర్యాల అభివృద్ధి, ప్రస్తుతం సంవత్సర ఎగుమతులకు రేవుల అభివృద్ధికి సంబంధించి దశల (సుమారు 150 లక్షల టన్నుల) వారీ కార్యక్రమం ద్వారా ఈ లక్ష్యాన్ని ఈ లక్ష్యం రెట్టింపు మేరకు వున్నది.

కామన్వెల్తు సభలో కాశ్మీర్ వివాదం

పాకిస్తాన్ ప్రస్తావించవచ్చునట

న్యూఢిల్లీ, డిసెంబర్ 25— లండన్‌లో జనవరి ఆరవ తేదీ నుంచి ప్రారంభం కానున్న కామన్వెల్తు ప్రధానుల సమావేశం పాకిస్తాన్ కాశ్మీర్ సమస్యను తిరిగి ప్రస్తావించవచ్చు.

పాక్ విదేశాంగమంత్రి అర్షద్ హుస్సేన్ నిన్న లాహోర్‌లో పత్రికల వారితో మాట్లాడుతూ ఈ విషయాన్ని సూచనప్రాయంగా తెలియచేశారు.

లండన్‌లో జరగనున్న కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో పాల్గొనే పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి అర్షద్ హుస్సేన్ నాయకత్వం వహిస్తారు.

ఆ సమావేశంలో కాశ్మీర్ సమస్యను ప్రస్తావించేది లేనిది ఆ సమావేశం ఎజెండా, చర్చల రూపంపై ఆధారపడి వుండగలదని డాక్టర్ హుస్సేన్ అన్నారు.

రష్యా విదేశాంగమంత్రి గ్రోమికో ఆహ్వానాన్ని పురస్కరించుకొని వచ్చే ఫిబ్రవరిలో తాను రష్యా సందర్శించగలనని కూడా ఆయన అన్నారు

అయూబ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాక్ ప్రజల పోరాటం

కొనసాగగలదని అజయ్‌ఖాన్ ఉద్ఘాటన

లాహోర్, డిసెంబర్ 25— రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించేవరకు పాకిస్తానీయులు ప్రస్తుత పోరాటాన్ని కొనసాగించవలసివుంటుందని తూర్పు పాకిస్తాన్ మాజీ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ మహమ్మద్ ఆజమ్‌ఖాన్ ఉద్ఘాటించారు.

పాకిస్తాన్ వ్యవస్థాపకుడు తన్ని జన్మదినోత్సవం సందర్భంలో ఒక ప్రకటన విడుదల చేస్తూ అయూబ్‌ఖాన్ ప్రభుత్వం పాకిస్తాన్ ఎందుకు ఏర్పడినదో దాని లక్ష్యానికి అనుగుణంగా లేదని ఆయన విమర్శించారు.

ప్రతి వ్యక్తికి సాంఘిక, ఆర్థిక న్యాయం నేర్పు కల్పించాలన్న లక్ష్యంతో పాకిస్తాన్ ఉద్భవించినదని జనరల్ అజమ్‌ఖాన్ ఉద్ఘాటించారు.

అయితే దురదృష్టవశాత్తు అలా జరగలేదని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య విరుద్ధమైన పరిపాలన చాలా కాలంగా కొనసాగడంవల్ల అన్ని రకాల చెడులు ప్రవేశించినవని, దమననీతి పెచ్చు పెరిగిపోయిందని జనరల్ అజమ్ పేర్కొన్నారు.

అపోలో రోదసీ నౌక గమనం

కేప్‌కెనెడి, డిసెంబర్ 25— రోదసీ నౌకను ప్రయోగించిన 91 గంటల 31 నిమిషాలకు అపోలో-8 చంద్రమండలానికి 6,673 మైళ్ళ దూరంలో సెకండ్‌కు 5375 అడుగుల వేగంతో భూతలిపైకు ఎదవిస్తున్నది.

ఎగుమతి పన్నులపై టీ జనుబుతరువాత, ఎగుమతి పిలువలో కాకిరాయికి తృతీయ స్థానం లభించింది.

ఎగుమతులు పెరగడం వల్ల కాకిరాయి ఉత్పత్తి కూడా గణనీయంగా హెచ్చింది. 1963-67 కాలంలో ఎగుమతులు పెరగడం వల్ల ఉత్పత్తి కూడా 80 శాతం మేరకు హెచ్చింది

లోకంతీరు

"చంద్రుడిలో ఒక కొండకి లోవెల్ తన భార్య మేరిలిన్ పేరు పెట్టాట"

"పాపం. భూమి ఆకర్షణ నుంచి తప్పించుకున్నాడుగాని, భార్య ఆకర్షణనుంచి తప్పించుకోలేకపోయాడు."

'చెక్ నాయకత్వంలో మార్పులు ఉండబోవు'

ప్రధాని సెర్నిక్ స్పష్టీకరణ

ప్రాగ్, డిసెంబరు 25—

చెకోస్లొవాకియా ప్రధాని ఆల్బ్రిచ్ సెర్నిక్ క్రిస్మస్ సందర్భంలో విన్న టెలివిజన్‌లో ప్రసంగిస్తూ కేప్‌లో జరిగిన సమావేశంలో పార్టీ, ప్రభుత్వ నాయకత్వానికి సంబంధించిన ఇట్టి సమస్యలను చర్చించలేదని అన్నారు

ఉక్రేనియన్ రాజధానిలో ఇటీవల జరిగిన చెక్-సోవియెట్ శిఖరాగ్ర సమావేశాన్ని గురించి ప్రకటిస్తూ ఆయన సైవిధంగా చెప్పారు.

కామ్రేడ్ కోసెగ్ స్లొవోవిస్కీ వల్ల ఇటీవల కొంతమంది వెలిబుచ్చి భయాందోళనల దృష్ట్యా తాను ఈ ప్రకటన చేస్తున్నట్టు సెర్నిక్ పేర్కొన్నారు.

కేప్ సమావేశంలో తాము ఎట్టి నిర్ణయాలు గైకొనలేదని, ఏ ఒప్పందాలపైన సంతకాలు జరగలేదని ఆయన అన్నారు.

సోవియెట్ నాయకులలో అనధికారికాభ్యర్థులు మాత్రమే చర్చలు జరిపామని, కేంద్ర సంఘం విస్తృతసమావేశం జరిగిన తర్వాత పరిణామాలను గురించి మాత్రమే తాము వారికి వివరించామని సెర్నిక్ చెప్పారు.

చైనాలో మావో పతనం తప్పదా?

బైపే, డిసెంబరు 25— త్వరలో జరగనున్న చైనా రొమ్మిదవ పీపుల్స్ కాంగ్రెసు మావో ప్రభుత్వం పతనాన్ని తప్పించడానికని చైనా కమ్యూనిస్టు వ్యవహారాల విభాగపు విన్న ఇక్కడ చెప్పారు.

హార్వోడ్ రక్షణ మంత్రిత్వశాఖ గూఢచారిశాఖ డైరెక్టరు యెసియాన్ ఒక సమావేశంలో మాట్లాడుతూ పై అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు

'హోమ్యోపతి వైద్యం దేశానికి అన్నివిధాలా అనువైనది'

జయసూర్య వైద్య కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ వి.బి. రాజు ఉద్ఘాటన

కాలేజీకి "రికగ్నిజిషన్" మంజూరు విషయంలో ప్రభుత్వం న్యాయం చేకూర్చగలదని కూడా హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 25—

హోమ్యోపతి వైద్యం కాల పరీక్షలకు తట్టుకొని నిలబడినదని, దానికి ఎక్కువ వ్యయం కానిదృష్ట్యా దేశానికి అన్నివిధాలా అనువైనదని రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు వివరించారు

నిన్న సాయంత్రం ఇక్కడ జయసూర్య హోమ్యోపతిక్ మెడికల్ కాలేజీ విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ, స్మర్గీయ డాక్టర్ జయసూర్య స్మారకచిహ్నంగా గత ఏడాది నెలకొల్పిన ఈ కాలేజీ విద్యార్థులకు శ్రీ రాజు అభినందించారు.

రికగ్నిషన్ మంజూరుచేసే విషయంలో కాలేజీకి ప్రభుత్వం న్యాయం చేకూర్చగలదని మంత్రి శ్రీ వి.బి. రాజు హామీ నిచ్చారు. అనేకమంది స్త్రీలు కూడా హోమ్యోపతి వైద్యం అభ్యసించడంపట్ల ఆయన హర్షం వెలిబుచ్చారు. హోమ్యోపతి వైద్యం పాకీసుకు గ్రామీణ ప్రాంతాలలో అవసరమైన సౌకర్యాలను సమకూర్చడం జరగగలదన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తంచేశారు. తమ యూనియన్ నిర్వహణ విషయంలో రాజకీయవేత్తలను అనుకరించరాదని ఆయన విద్యార్థులకు హితవు చెప్పారు.

తొలుత జయసూర్య స్మారకసంఘం చైర్మన్ శ్రీ వి. సత్యనారాయణరావు మంత్రికి స్వాగతం చెబుతూ, కాలేజి స్థాపన నిమిత్తం విధుల సేకరణకు సంఘం గైకొన్న వివిధ చర్యలను గురించి వివరించారు.

ఇప్పటికి రెండు లక్షల రూపాయలు వసూలైనవని, గతసంవత్సరంలో ప్రారంభింపబడిన ఈ కాలేజీలో నాలుగేళ్ళ డిప్లమా కోర్సును బోధిస్తున్నామని ఆయన చెప్పారు. అన్నివిధాలా యోగ్యతలు కలిగిన అధ్యాపక సిబ్బంది కలిగిన సంస్థ రాష్ట్రంలో ఇదొక్కటి మాత్రమేనని ఆయన అన్నారు.

(మిగతా 4 వ పేజీలో)

వివిధ దేశాలలో క్రిస్మస్ వేడుకలు

కామన్వెల్తు దేశాలు పాత స్పర్ధలను విస్మరించాలని బ్రిటిష్ రాణి విజ్ఞప్తి

బెతెల్‌హామ్, డిసెంబర్ 25—

మానవుడు చంద్రమండలం కక్ష్యలోకి ప్రవేశించిన ఈ శుభ సమయంలో క్రీస్తు జన్మించిన బెతెల్‌హామ్ నగరంలో గత రాత్రి క్రిస్మస్ వేడుకలు జరిగినవి

క్రిస్మస్ సందర్భంలో బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ ఒక సందేశం పంపుతూ కామన్వెల్తులో పాతస్పర్ధలు తలెత్తడం చాలా ప్రమాదకరమని హెచ్చరించారు

కాథలిక్ మతాధిపతి అల్బరోగోర్కిక్యన్ సందర్భంలో ఇక్కడ గుమికూడిన అసంఖ్యాకమైన యాత్రికులను ఉద్దేశించి బైబిల్ చదివారు

అయితే ఇక్కడకువచ్చే యాత్రికుల భద్రతకు తాము హామీనివ్వజాలమని అరబ్ గెరిల్లాలు ప్రకటించిన దృష్ట్యా క్రీస్తుజన్మించిన భవనంతోసహా నగరంలోని అన్ని భవనాలపైన సైనికులు కాపలా వున్నారు.

క్రీస్తు జననాన్ని గురించి దేవత చెప్పినట్లు భావించబడుతున్న బెతెల్‌హామ్ వెలుపలి తోటలో కూడా యాత్రికులను పోలీసులు సోదా చేశారు.

టూరంటోనగరంలో పోప్ పాల్‌కు ఘన స్వాగతం

టూరాంటో (ఇటలీ), డిసెంబర్ 25— ఇటలిలో ఐదుగు ప్రాంతంవున్న టూరాంటో నగరానికి రాత్రి పోప్‌పాల్ వచ్చినప్పుడు దారిద్ర్యానికి, నిరుద్యోగానికి వ్యతిరేకంగా ఆందోళన జరుగుతున్నవారితో సహా ఎలుగుపు అయనకు ఘన స్వాగతమిచ్చారు.

పోప్‌పాల్ బాగులేని కారులో వెడుతున్నప్పుడు తమ వేతనాలు పెంచాలని, దక్షిణ ఇటలీ అభివృద్ధికి మరింత ఆర్థిక సహాయం చేయాలని ఫలకాలు పట్టిన అట్టలను ప్రదర్శించారు.

పోప్‌పాల్‌కు దాదాపు మూడు లక్షల మంది ప్రజలు స్వాగతం చెప్పినట్టు పోలీసులు అంచనావేశారు.

క్రిస్మస్ పర్వదినం నాడు పోప్‌పాల్ వాటికన్ సిటీవదలి మరొకనగరం వెళ్ళడం ఇది రెండవసారి.

రెండు సంవత్సరాలక్రితం క్రిస్మస్ పండుగకు అనుగు అంతకుముందే వరదవీభత్సానికి గురియైన ఫ్లారెన్స్ సందర్శించారు

టూరాంట్ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులు పోప్‌పాల్‌కు కానుకలుగా ద్రాక్షారసాయం రొట్టె తీసుకొని వచ్చారు.

కార్మికుల అవసరాలను, కోర్కెలను దర్శించి పరిష్కారం చేయబోదని పోప్‌పాల్ కార్మికులకు ఎరుగ చెప్పారు.

కార్మికులకు అవసరమైనది కేవలం ఆర్థిక న్యాయం, వేతనాలు మాత్రమేకాదని, సాంఘిక న్యాయం కూడా అవసరమని పోప్‌పాల్ ఉద్ఘాటించారు.

ఎలిజబెత్ రాణి క్రిస్మస్ సందేశం

లండన్ డిసెంబర్ 25—బ్రిటిష్ కామన్వెల్తులో పాత స్పర్ధలు తిరిగి తలెత్తడం అత్యంత ప్రమాదకరమని బ్రిటిష్ రాణి ఎలిజబెత్ తన క్రిస్మస్ సందేశంలో హెచ్చరించారు

వివిన్న జాతులమధ్య, ప్రాంతాలమధ్య వర్గాల మధ్య సామరస్యం, సోదరభావం పెంపొందకపోతే ప్రపంచం మనుగడకే ముప్పు వాటిల్లగలదని ఆమె హెచ్చరించారు.

సోదరభావం పెంపొందడానికి అంతర్జాతీయ సంస్థలు తోడ్పడాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

బ్రిటిష్ ప్రజలు లోగడ పెక్కు ప్రమాదాలను అధిగమించారని పాత స్పర్ధలను అణచివేయకపోతే మరింత పురోభివృద్ధిని సాధించజాలమని ఆమె స్పష్టం చేశారు.

కామన్వెల్తుకు సంబంధించిన దేశాలు పరస్పర సహకారానికి గట్టి కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు

పరస్పర సహకారాన్ని పెంపొందించుకోనకపోతే అది హాస్య దృష్టితో కూడినదే కాగలదని బ్రిటిష్ రాణి హెచ్చరించారు.

హానోయ్‌లో

హానోయ్, డిసెంబర్ 25— సుస్థిర శాంతిస్థాపన జరగకుండా అవిశ్రాంత పరిస్థితిలో వున్న హానోయ్ నగరం ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్నది.



1968 డిసెంబర్ 26 గురువారం
శ్రీ కీలకనామ సంవత్సర పుష్య శుద్ధ సప్తమి
సప్తమి : ఉ॥ 7–41 ఉత్తరాభాద్ర : రా॥ 5–33
వర్జ్యం : సా॥ 2–33 నుంచి 4–14 వరకు

•

1968 డిసెంబర్ 27 శుక్రవారం
శ్రీ కీలకనామ సంవత్సర పుష్య శుద్ధ అష్టమి
అష్టమి : ఉ॥ 8–11 రేవతి : పూర్తి
వర్జ్యం : సా॥ 6–33 నుంచి 8–18 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

సహజీవనం

విచిత్ర ప్రతిపాదనలు చేయడంలో శ్రీ రాజాజీ, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఒకరి కొకరు తీసిపోరు ఇండియా, పాకిస్తాన్‌ల సమస్యలకు సంబంధించిన ప్రతిపాదన లేవైనా వారు చేసినప్పుడల్లా అవి ఇండియాకు అననుకూలంగా, పాకిస్తాన్‌కు అనుకూలంగా వుండేట్టు కూడా చేస్తారు. ఈ ప్రతిపాదనలవల్ల తప్పంతా ఇండియాదే అయినట్టు, పాకిస్తాన్ చాలా సహేతుకంగా ప్రవర్తిస్తున్నట్టు ఒక భావం ప్రచారం కాగల అవకాశం కలుగుతున్నది

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఇటీవల నిర్యుద్ధ సంధిపై చేసిన ప్రకటనకు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇచ్చిన వివరణ ఇటువంటిదే ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కడచిన ఆగస్టులో పాకిస్తాన్‌ను మరొకసారి నిర్యుద్ధ సంధికి ఆహ్వానించారు కొన్ని నెలల ఆలస్యం తరవాత దీన్ని అంగీకరిస్తున్న అభిప్రాయం కలిగే విధంగా ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ సమాధానమిచ్చారు. అయితే, నిర్యుద్ధ సంధికి ఆయన కొన్ని షరతులు పెట్టారు నిర్యుద్ధ సంధితోపాటు ఉభయ దేశాల మధ్య ఇతర వివాదాల పరిష్కారాన్ని ఏ విధంగా సాధించాలో నిర్దేశించే మరొక సంధిని కూడా కుదుర్చుకోవాలని ఆయన సూచన.

నిర్యుద్ధ సంధిని గతంలో ఇండియా కొన్నిసార్లు ప్రతిపాదించకపోలేదు కాని, ప్రతిసారి దాన్ని పాకిస్తాన్ త్రోసిపుచ్చుతూ వచ్చింది ఈసారి అలా కాకుండా మరొక సంధి గురించిన ప్రస్తావన కూడా తీసుకువచ్చింది.

అందుచేత, అయూబ్‌ఖాన్ మన ప్రతిపాదనను కేవలం త్రోసిపుచ్చలేదని, దాన్ని జాగ్రత్తగా, నిశితంగా పరిశీలించాలని, ఇటీవల ప్రధాని ఇందిరా గాంధి చేసినట్టుగా అయూబ్‌ఖాన్ సమాధానాన్ని కొట్టివేయరాదని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్ఘాటిస్తున్నారు. ఆయనకు అయూబ్‌ఖాన్ ప్రతిపాదనలో ఏదో విశేషార్థం గోచరిస్తున్నది అది ఏదో నెమ్మదిగా కనిపెట్టడానికి ఇండియా పాకిస్తాన్‌తో సంభాషణలు జరపాలని ఆయన సూచిస్తున్నారు.

ఆ విశేషార్థమేదో శ్రీ జయప్రకాశ్‌కు కనబడుతున్నదేమోగాని, ఇతరులెవ్వరికీ కనబడడంలేదు నిర్యుద్ధసంధికి ముందు అన్ని వివాదాలను గురించి ఒప్పందం జరగాలన్న పాతపాటే అయూబ్ ప్రకటనలో ధ్వనిస్తున్నది ఇంతవరకు కాశ్మీర్ వివాదానికే పాకిస్తాన్ ప్రాధాన్య మిచ్చేది. ఇటీవల కొంతకాలంగా గంగాజలాలవివాదానికికూడా ప్రాధాన్యమిస్తున్నది. మొత్తంపై అది ఇండియాతో వివాదాల సంఖ్యను పెంచుతున్నదికాని తగ్గించడం లేదు. వీటి పరిష్కారానికి సంబంధించిన ఒప్పందాన్ని ముందుగా కుదుర్చుకోవాలట, ఆ తర్వాతనే నిర్యుద్ధ సంధి సాధ్యమట

పాకిస్తాన్ దృష్టిలో స్లైబిసైట్, లేదా కాశ్మీర్‌ను తనకు అప్పగించడం — ఇవే కాశ్మీర్ వివాద పరిష్కార మార్గాలు వీటిని రెంటిని ఇండియా ఇదివరకే తిరస్కరించింది, గంగాసదీ జలాల విషయంలో తనకు ఎక్కువ వాటా రావాలన్నది పాకిస్తాన్ వాదం దీన్ని కూడా ఇండియా తిరస్కరించింది ఈ వాదవైరుధ్యాలలో మార్పు లేనప్పుడు వాటి విషయమై ఒప్పందం ఇప్పటిలో కుదరడం సాధ్యమా ?

అయితే, నిర్యుద్ధ సంధివేరు పరిష్కారం కాని వివాదాలున్నాయి కనుకనే ఈ సంధిని గురించి ఇండియా ప్రస్తావించవలసివచ్చింది వివాదాలు పరిష్కారమైతే నిర్యుద్ధ సంధి అవసరమే లేదు పాకిస్తాన్ వివాద పరిష్కారానికి, నిర్యుద్ధ సంధికి ముడిపెడుతున్నది దాని ద్వారా ఇండియా ప్రతిపాదనను అది తిరస్కరించినట్టే ఈ సామాన్యార్థానికి మించి విశేషార్థ మేదో శ్రీ జయప్రకాశ్‌కు కనిపించడం విశేషమే

రాజాజీ ఇంతకంటె విచిత్రమైన ప్రతిపాదనచేశారు కాశ్మీర్‌ను పదేళ్ళపాటు అమెరికా, బ్రిటన్, రష్యాల సమష్టి పరిపాలనలో వుంచాలట ఆ తర్వాత ఆ మూడు అగ్రరాజ్యాలు ప్రజాభీష్టం ప్రకారం కాశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించి తప్పుకోవాలట.

కాశ్మీర్‌ను ఐక్యరాజ్య సమితి పాలనలో వుంచాలని కొన్ని ప్రతిపాదనలు ఇదివరకే వచ్చాయి వాటిని పోలినదే రాజాజీ ప్రతిపాదన. కాశ్మీర్ స్వచ్ఛందంగా ఇండియాలో చేరింది. దానిలో అంతర్భాగమైంది జరిగినదల్లా కాశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకొనడం. అందుచేత ఇది ఇండియా, పాకిస్తాన్‌లకు సంబంధించిన వివాదం. ఇందులో పరాయి రాజ్యాలకు ప్రమేయం ఏమున్నదో అర్థంకావడం లేదు. పరరాజ్యాలకు కాశ్మీర్ పరిపాలనను అప్పగిస్తే కాశ్మీర్‌పై సార్వభౌమత్వాన్ని ఇండియావదులుకున్నట్టే ప్లెబిసైట్, మధ్యవర్తిత్వం మొదలైన ప్రతిపాదనల వలెనే ఇదికూడాపాకిస్తాన్‌కుఅంగీకారయోగ్యంకావచ్చు. కాశ్మీర్‌పై ఇండియా సార్వభౌమత్వాధికారాన్ని వదులుకునేట్టు చేయడమే పాకిస్తాన్ పరమాశయం ఇందుకు ఇండియా ఎన్నటికి అంగీకరించబోదు. సహజీవనం పేరుతోనైనా సరే సార్వభౌమాధికారం వదలుకొనడానికి ఇండియా ఎన్నటికి అంగీకరించబోదు. ఈ వింత ప్రతిపాదన చేయడంలో రాజాజీ ఉద్దేశ మేమిటో ఆయనకే తెలియాలి.

నక్సలైట్ సమస్య

నక్సల్‌బారీ వాదుల పట్ల మార్క్సిస్టు పార్టీకి ఎందుకో అంత ప్రేమ ? నక్సలైట్ వర్గం చర్యలను అణచివేయడానికి చేసే ఏ శాసనాన్ని అయినా తాము ప్రతిఘటిస్తామని మార్క్సిస్టు నాయకుడు శ్రీసుందరయ్య మొన్న కొచ్చిన్‌లో చెప్పారు.

ఇండియాలో కమ్యూనిస్టు పార్టీ మొదట మితవాదులు, అతివాదులుగా చీలిపోయింది. ఆ తర్వాత అతివాదులలో నక్సల్‌బారీ వర్గం బయలుదేరి మార్క్సిస్టు పార్టీ నుంచి చీలిపోయింది దీనితో మార్క్సిస్టు పార్టీ బలహీనపడింది ఒకవంక నక్సలైట్‌ల చర్యలను వారు ఖండిస్తూనే వున్నారు. మరొకవంక ఆ చర్యలను అణచివేయడానికి ప్రభుత్వం గైకొనే చర్యలను వారు నిరసిస్తున్నారు.

దీన్నిబట్టి నక్సలైట్ వర్గాన్ని పైకి విమర్శిస్తున్నా, వారి విద్రోహ చర్యలపట్ల మార్క్సిస్టు పార్టీకి సానుభూతి కలదనే అర్థం కావడంలేదా? రష్యాతో పాటు చైనాను కూడా కొద్దిగా విమర్శించడం, నక్సలైట్ వర్గాన్ని అణచివేయ రాదనడం మార్క్సిస్టు పార్టీ ఒక ఎత్తుగడగా మాత్రమే చేస్తున్నట్టు కనిపించడం లేదా?

విద్రోహ చర్యలను అరికట్టడానికి శాసనం అవసరం కావచ్చునని హోం మంత్రి శ్రీ చావన్ ఇటీవల సూచించారు. అట్టి శాసనం చేయడం జరిగితే, అది తమపై కూడా ప్రయోగింపబడవచ్చునని మార్క్సిస్టు పార్టీ భయంకావచ్చు. కాని తమ పార్టీ విద్రోహ చర్యల జోలికి పోకుండా రాజ్యాంగ సమ్మతమైన పద్ధతులనే అనుసరించే పక్షంలో ఇట్టి భయం అనవసరం కాదా?

నిజానికి మార్క్సిస్టు పార్టీని నిషేధించాలని సూచనలు వచ్చినప్పుడెల్లా అట్టి ఉద్దేశం ప్రభుత్వానికి లేదని హోం మంత్రి శ్రీ చావన్ విస్పష్టంగా ప్రకటిస్తున్నారు. రాజ్యాంగరీత్యా ఏ పార్టీని నిషేధించే అవకాశం లేదని కూడా ఆయన చెబుతున్నారు. అందుచేత మార్క్సిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వపు ఉద్దేశాల పట్ల భయసందేహాలు పెంచుకోవలసిన అవసరం లేదు. అరాజక చర్యలను, విద్రోహాన్ని అణచివేయడానికిమాత్రమే కేంద్రప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. ఈ ఉద్దేశం మంచిది కాదని మార్క్సిస్టులు అనగలరా? నక్సల్‌బారీ వాదులు విద్రోహానికి కారకులవుతున్న పక్షంలో వారిని నిస్సందేహంగా అణచివేయవలసిందే వారి విధానాలతో విభేదిస్తున్న మార్క్సిస్టు పార్టీకూడా ఇందులో ప్రభుత్వానికి తోడ్పడ వలసిందే కేంద్రం ఆలోచనలో వున్న శాసనాన్ని ప్రతిఘటించడం ఇట్టి తోడ్పాటుకు మార్గం కాజాలదు. ఆవిధంగా ప్రతిఘటిస్తే మార్క్సిస్టులు పైకి ఏమి చెబుతున్నా వారి సానుభూతి నక్సలైట్లపై కలదనే దేశం అర్థం చేసుకుంటుంది.

చంద్రలోక యాత్రికులు తప్పించుకున్న ప్రమాదాలు

ప్రస్తుతం చంద్రమండలం కక్ష్యలోనుంచి భూమి కక్ష్యలో పరిభ్రమిస్తున్న అమెరికన్ అపోలో యాత్రికుల మహాకోదండ యాత్ర అత్యంత ప్రమాదభరితమైనది. వారు ప్రయాణిస్తున్న చంద్రమండల నౌక పేలుడు 18కోట్లరూపాయలు. శాస్త్రజ్ఞుల అంచనా ప్రకారం ఈయాత్రలో వున్న ప్రమాదాలను వివరించడం ఈవ్యాసం వుద్దేశం. ఈ యాత్రలోని ప్రమాదాలను తెలుసుకుంటే అది ఎంత మహత్తరమైనదో, ఎంత అద్భుతమైనదో, మరెంత ప్రమాదమైనదో తెలుసుకోవచ్చు. కొందరు శాస్త్రవేత్తలు వేసిన అంచనా ప్రకారం అలాంటి యాత్రికులు చంద్రనౌకలోనే ప్రమాదాన్ని ఎదుర్కొనవచ్చు, లేదా, వారినౌక చంద్రమండలం భూళిలో సమాధికావచ్చు, లేదా భూమి వాతావరణంలోపికి పునఃప్రవేశించేటప్పుడు అది భస్మీపటలం కావచ్చు.

సాహసిక యాత్ర

కొందరు శాస్త్రవేత్తలు ఈ యాత్రను మానవుని విశిష్టమైన సాహసిక యాత్రగా వర్ణించారు. ఎవరో దాకా ఎందుకు? బ్రిటన్‌లోని జోడెల్ బ్యాంకి డైరెక్టర్ సర్ బెర్నార్డ్ లొవెల్ దాన్ని "అనవసరమైన సాహసిక యాత్ర" అని, "తుంటరి చర్య" అని విమర్శించారు, అయితే, మొన్న అమెరికన్ యాత్రికులు సురక్షితంగా చంద్రమండలంచేరి పుంగమి స్తుందేసరికి ఆయనే ఈ యాత్రను ప్రశంసించారనుకోండి.

ఒక్క దశాబ్దంలోగా చంద్రమండలంపై మానవుడు కాలూనాలని 1961 లో ప్రెసిడెంట్ కెనెడీ కన్నకలలకు ఇది వాస్తవరూపం. ఫ్రాంక్ బోర్మన్, జేమ్స్ లొవెల్, విలియం అండర్స్‌లు జరుపుతున్న ఈ మహా ప్రమాదకరమైన యాత్ర సాంకేతికశాస్త్రంలో మహాద్భుతం; ఇది చంద్రమండలంలో మానవుడు దిగడానికి పూర్వరంగం.

ఈ యాత్రికులు చంద్రమండలాన్ని పదిసార్లు చుట్టి, ఆ దివినుంచి భువికి సురక్షితంగా దిగివస్తే, వచ్చే వేసంగిలోనే చంద్రలోకానికి మానవులను దింపాలని అమెరికా ప్రయత్నించవచ్చునట.

చంద్రమండలంపై ఎవరుముందు కాలూనుతారన్న పోటీ చాలాకాలంగా అమెరికా, రష్యాలకు జరుగుతున్నది, ఈ విషయంలో ప్రస్తుతానికి అమెరికాదే ముందంజగా వున్నదని చెప్పవచ్చు. రష్యా ఇంతవరకు 322 రోదసీ ప్రయోగాలను జరిపింది. పదిసార్లు రోదసీలోకి మానవులను పంపింది. ఒకసారి ఒక మహిళను కూడా పంపింది.

కాగా, అమెరికా 578 రోదసీ ప్రయోగాలు జరిపి వీటిలో పదిహేడుసార్లు మానవులను రోదసీలోకి పంపింది. పోతే, మనుషులు లేకుండా చంద్రుని చుట్టూ తిరగడానికి అమెరికా అయిదుసార్లు రోదసీ నౌకలను పంపగా, రష్యా ఏడుసార్లు పంపింది.

మనుషులు లేని రోదసీ నౌకలను రెండు దేశాలు మొత్తం అయిదుసార్లు చంద్రునిపై దింపాలు.

ప్రయోగ విశేషాలు

అపోలో చంద్ర నౌకను మొన్న 21 వ తేదీన అమెరికా ప్రయోగించింది, దాన్ని ఒక ప్రచండమైన రాకెట్టు రోదసీలోకి నెట్టింది. ఈ నౌకలో 55 లక్షల పిడి భాగాలున్నాయి. రాకెట్టు ఎత్తు 363 అడుగులు. ఈ రాకెట్టు మొదటిదశ ప్రేలుడు చంద్ర నౌకను 38 మైళ్ళ రోదసిలోకి నెట్టింది. ఇది రెండున్నర నిమిషాలలో జరిగింది రెండవ దశ ప్రేలుడులో చంద్రనౌక భూమినుంచి 119 మైళ్ళ దూరం వెళ్ళింది. మూడవ దశలో రాకెట్టు ప్రేలి నప్పుడు అపోలో రెండుసార్లు భూమి కక్ష్యలో ప్రదక్షిణం చేసింది, అప్పుడు చంద్రనౌక వేగం గంటకు 17,500 మైళ్ళు. అక్కడినుంచి అది చంద్రుని కక్ష్యలో ప్రవేశించడానికి గంటకు 25 వేల మైళ్ళ వేగాన్ని అందుకుంది.

ఈ దశలన్నింటిలో అపోలో చంద్రుని కక్ష్యలో ప్రవేశించే దశ అత్యంత ప్రమాదభరితమైనది. ముఖ్యంగా ఆ కక్ష్యలోకి ప్రవేశించే ముందు చంద్రనౌక వేగాన్ని తగ్గించాలి. అప్పుడు కనుక నౌక చంద్రమండల గురుత్వాకర్షణ శక్తికి లొంగిపోతే దానికి తీవ్ర ప్రమాదం కలుగుతుంది. తిరిగి రాకెట్టు ప్రేలి. అది చంద్రుని గుప్పిటినుంచి బయటపడేవరకు అలా ఆ శీతలకరుని చరని కౌగిలిలో వుండిపోవలసిందే. లేదా, అంత వేగంతో చందమామ కక్ష్యలోనికి ప్రవేశించడం కూడా ప్రమాదకరమే. ఈ ప్రమాదాన్ని చంద్రనౌక కెప్టెన్ బోర్మన్ అతిసేర్పుతో మంగళవారం మధ్యాహ్నం తప్పించుకుని. తన నౌకను చంద్రుని కక్ష్యలో ప్రవేశపెట్టాడు.

చంద్రుని కక్ష్యలో ప్రవేశించిన తరువాత ఈ నౌక పదిసార్లు చంద్రునిచుట్టూ తిరగాలి. అప్పుడు చంద్రుని నుంచి నౌక దూరం కేవలం 70 మైళ్ళ వుంటుంది. ప్రతి రెండు గంటలలోను 45 నిమిషాలు ఈ నౌక చంద్రుని అవతలివైపు వుంటుంది. అప్పుడు నౌకకు, భూమికి ఎలాంటి సంబంధం వుండదు. ఈ సమయంలో కనుక చంద్ర నౌక ఇంజను సరిగా పనిచేయకపోతే అది చంద్రమండలంలో డీకొనే ప్రమాదం వుంది. లేదా దారితప్పి తన యిషం వచ్చినట్టు స్వైరవిహారంవలె పిచ్చిగా చుట్టు వేసే ప్రమాదం కూడా వుంది. అప్పుడు దానిలోని యాత్రికులకు ప్రాణవాయువు అయిపోతుంది. అలా వారు వారంరోజుల కంటె వుండలేరు.

అయితే, ఈ ప్రమాదాలన్నిటివి అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకొనకపోలేదు. నౌకలోని ముఖ్యమైన భాగాలు పనిచేయకపోతే, ఒక్కొక్కదానికి ప్రత్యామ్నాయమైన ఏర్పాటు చేయబడ్డాయి. కొన్నింటికి రెండు మూడు ప్రత్యామ్నాయపు ఏర్పాట్లుకూడా చేయబడ్డాయి. అంటే ఒక "మర" పని చేయకపోతే మరొక "మర"ను పని చేయించి ప్రమాదం లేకుండా చేయవచ్చు. కాని. "థ్రస్ట్ చాంబర్" మాత్రం ఒక్కటే వుంది. దానికి ప్రమాదం రాకుండా యాత్రికులు చూచుకోవాలి. అయితే దాన్ని అనేకసార్లు పరీక్ష చేసి, అది నమ్మదగినదని నిర్ధారణ చేశారు.

మరొక పెద్ద సమస్య

పోతే, ఈ ప్రదర్శనం పూర్తి చేసిన తరువాత చంద్రుని కక్ష్యనుంచి భూమి మీదకు రావడం ఒక పెద్ద సమస్య; పెద్ద సమస్యే కాదు, మహాప్రమాదం కూడా. ఆ సమయానికి తిరిగిమరొకసారి రాకెట్టును ప్రేల్చితే, ఆ దెబ్బకు చంద్రనౌక భూమి కక్ష్యలోనికివస్తుంది. అయితే అప్పుడుకనక రాకెట్టు ప్రేలకపోతే, చంద్రనౌక చంద్రుని చుట్టూ అలా పరిభ్రమిస్తూవుండవలసిందే. దానిలోని యాత్రికులు అలా వుండిపోలసిందే. అయితే, ఒకవేళ ప్రమాదవశాత్తు అలాంటిది జరిగితే, రష్యా తనవద్దవున్న మరొక చంద్రనౌకనుపంపి వారిని భూమిమీదకు తీసుకువచ్చే అవకాశాలను గురించి ఇప్పుడు చరిలంచబడుతున్నది.

గంటకు 25 వేల మైళ్ళ వేగంతో భూమిమీదకు చంద్రనౌక దిగేటప్పుడు భూమివాతావరణపు ఒరిపిడికి అతిదగ్ధమయ్యే అవకాశంవున్నది. దానివేగాన్ని బాగా తగ్గిస్తే. అది భూమి కక్ష్యలోనూడ్యనిచుట్టూ ఉష్ణగ్రహంవలె తిరిగే ప్రమాదంవుంది, ఈ చంద్రలోక యాత్రికుల జీవితాలు పద్దెనిమిది లక్షల రూపాయల చొప్పున ఇన్సూరు చేయబడ్డాయి.

ఈ వ్యాసాన్ని ఇంతవరకు వ్రాసిన తరువాత అపోలో యాత్రికులు చంద్రమండలం కక్ష్య నుంచి కూడా జయప్రదంగా భూమి కక్ష్యలోకి ప్రవేశిస్తున్నట్టు వార్త వచ్చింది. వారి యాత్రలో ముఖ్యభాగం జయప్రదంగా పూర్తి అయినట్టే, ఇక రేపు (27వ తేదీ) పసిఫిక్‌లో వారు సురక్షితంగా దిగడమే తరువాయి. దాన్ని కూడా వారు విజయవంతంగా సాధించాలని యావత్ప్రపంచం కోరుతున్నది.

మన పురాణాల ప్రకారం శ్రీరాముడు చందమామ కావాలని కోరగా, తల్లి కౌసల్య చందమామను యివ్వలేక అద్దంలో ఆ అందాలబాలుణ్ణి చూపిస్తే, ఆ బాలరామచంద్రుడు సంతృప్తిపడ్డాడని గాథ. మరి, భవిష్యత్తులో మన భావితరాల పసిపిల్లలు చందమామ కావాలని కోరితే, వారిని ఎకాఎకిని ఆ మామ దగ్గరకే తీసుకువెళ్ళే రోజు రాదని ఎవరు చెప్పగలరు ? ఇక భవిష్యత్తులో పసిపిల్లల తల్లులు "చందమామరావే, జాబిల్లిరావే !" అని పాడ నక్కరలేకుండా, చందమామే తన మేనల్లుళ్ళను తనవద్దకు పిలిపించుకోవచ్చు.

(అపోలో యాత్రను గురించి పెక్కుమంది పాశ్చాత్య శాస్త్రవేత్తలు వెలిబుచ్చిన అభిప్రాయాలు అధారంగా)

రాష్ట్రమంతటా ఆర్.టి.సి. ఉద్యోగుల ప్రదర్శనలు

జనవరి రెండున జరపడానికి రాష్ట్ర ఉద్యోగ సంఘం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 25 — తమ కోర్కెలపట్ల దూరదృష్టి చూపుతున్న ప్రభుత్వానికి నిరసనగా. జనవరి రెండవ తేదీన ఆర్. టి. సి కార్యాలయాల ఎదుట ప్రదర్శనలు జరుపవలసిందిగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్యవర్గం సంస్థ ఉద్యోగులకు పిలుపునిచ్చింది.

సంస్థ జనరల్ మేనేజర్‌లో ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చర్చలు జరుపుతున్న వార్త తెలుసుకొన్నట్టు కార్యవర్గం తెలుసుకొన్నది.

కార్యవర్గం శ్రీ యూసుఫ్ మొహిద్దీన్ అధ్యక్షతన సమావేశమైనది.

"మెకానికల్ సిబ్బందికి వాషింగ్ అలవెన్సు, యూనిఫారమ్స్ సిబ్బందికి మరొక జత దుస్తులు ఇవ్వడం, మొత్తం ముగ్గురు పిల్లలకు అదనంగా ఒక పిల్లవాని విద్యకు భత్యం, నాన్ పర్మనెంట్ ఉద్యోగుల సమర్థతను పరీక్ష రద్దుచేయడం ప్రోత్సాహకరంగానే వున్నదిగాని, కొన్ని వర్గాల వారిని ప్రక్కకు నెట్టడం, వేతనాలను పెంచకపోవడం వంటి తీవ్రమైన విషయాలపట్ల ఉద్యోగులు అసంతృప్తిపై వున్నారు అని ఆ సమావేశం తీర్మానించింది.

పై అభిప్రాయంరుష్ట్యా రాష్ట్ర మంతటా భవిష్యత్తు పోరాటానికి సంసిద్ధులు కావాలని ఆర్.టి.సి ఉద్యోగులుఅడేభ్యో తీర్మానం చేశారు.

చతుర్థ ప్రణాళికలో నీటిసరఫరా డ్రైనేజి పథకాలకు పెట్టుబడి

450 కోట్లు ఉండవచ్చుననిభావన

న్యూఢిల్లీ, డిసెంబర్ 25— పట్టణాలు, పల్లెలలోని నీటి సరఫరా సమస్యను పరిష్కరించడానికి 2200 కోటు లేదా అంతకు మించి పెట్టుబడి కావాలి.

అయితే పతితర్థ ప్రణాళికాకాలంలోని పట్టణాలు గ్రామీణ ప్రాంతాలలోని నీటి సరఫరా, డ్రైనేజి పథకాల క్రింద 450 కోట్లు కేటాయి చదోతున్నట్టు తెలుస్తున్నది.

జాతీయ నీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమం 1964 లో ప్రారంభమైనప్పటినుంచి 220 కోట్ల వ్యయంలో వివిధ రాష్ట్రాలలోని 11 50 పట్టణ ప్రాంతాలు. 2450 పల్లె ప్రాంతాలు దీనివల్ల లాభంపొందినవి.

విద్యాభివృద్ధికి కేటాయింపు

తగ్గించడం ప్రమాదకరమని డాక్టర్ త్రిగుణసేన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 25— నాలుగవ ప్రణాళికా కాలంలో విద్యకు కేటాయించ సంకల్పించిన మొత్తాన్ని రు. 1300 కోట్ల నుంచి రు. 850 కోట్లకు తగ్గించే పక్షంలో దేశంలో విద్యాభివృద్ధి మందగించగలదని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ మొన్న హెచ్చరించారు.

దేశాభివృద్ధికి, విద్యారంగం అభివృద్ధి అత్యంత ముఖ్యమని విద్యకు కేటాయింపు రు. 1000 కోట్లకు ఎట్టి పరిస్థితిలోను తగ్గరాదని పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రతి పురం సంఘం సమావేశంలో డాక్టర్ త్రిగుణసేన్ స్పష్టం చేశారు.

విద్యా రంగం కనీస పేర్పరణకు నాలుగవ ప్రణాళికలో కేటాయింపు సరిపోవన్న అభిప్రాయాన్ని అయన వెలిబుచ్చారు.

దేశంలో జననాల సంఖ్య తరుగుదల

ఏడాదిలో పది లక్షలు

న్యూఢిల్లి, డిసెంబర్ 25— జననసంఖ్య ప్రమాణం పడిపోయినట్టు, దేశంలోని కొన్ని ప్రాంతాలలో ఇటీవల జరిపిన సర్వేల వలన విదితమైనదని ఇక్కడ విడుదలయిన పత్రికా ప్రకటన వలన తెలుస్తున్నది.

అస్సాంలోని ఇండియన్ టీ అసోసియేషన్ వారి టీ తోటల ప్రాంతాలలో జనన సంఖ్య 1963 లో 43.4 వుండగా 1965 లో 2.3 పు తగ్గిపోయిందని తెలుస్తున్నది.

ఇంతవరకు తీసుకొన్న కుటుంబనియంత్రణ చర్యలవలన 1967-68 లో పది లక్షలకు పైగా జననాలు అపగలిగినట్టు. కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాలలో తీవ్రంగా పాటుకొని విస్తరించడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ చెప్పు చర్యలు తీసుకుంటుందని ఆ ప్రకటనవలన తెలుస్తున్నది.

బెంగుళూరు డిసెంబరు 25— అదాయపు పన్నుల అపిలేట్ ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పులు, తమవద్దకు న్యాయంకోసం వచ్చే వారికి పూర్తి తృప్తిని కలుగజేయాలని కేంద్ర న్యాయ మంత్రి శ్రీ గోవిందమీనన్ మొన్న ఇక్కడ అన్నారు.

నాట్యకళ ప్రదర్శన

ప్రసిద్ధ భారతీయ నాట్యాచార్యుడు శ్రీ ఉదయ శంకర్



త్రాను నిలబడలిగేశక్తి వున్నంతవరకు నృత్యాలు చేస్తూనే వుంటానని. తాను రిటైరు అయ్యే ప్రసక్తి లేనేలేదని మొన్న మెంఫిస్‌లో రక్తనాళం తెగడంవల్ల అమెరికా ఆసుపత్రిలో చికిత్సపొందిన ప్రఖ్యాత భారతీయ నాట్యాచార్యుడు శ్రీ ఉదయశంకర్ అనడం నాట్యకళకే జీవితాన్ని అంకితంచేసిన ఆయన మనః ప్రవృత్తికి అనుగుణంగానే వుంది.

ఈయన, ప్రపంచ ప్రఖ్యాత సితారావాద్య నిపుణుడు రవిశంకర్ అన్నదమ్ములన్న సంగతి చాలామందికి తెలియకపోవచ్చు, ఇద్దరు అన్నదమ్ములు వేర్వేరు రంగాలలో ప్రవేశించి ప్రఖ్యాతిని పొందడం ఆశ్చర్యకరమైన విషయమేకాక ఆనందదాయకమైన విషయం కూడా.

శ్రీ ఉదయశంకర్ పాశ్చాత్య ప్రపంచంలో భారతీయ నాట్యరీతిని గురించి విశేషంగా ప్రచారం చేశారు. అయన అనేకసార్లు యూరప్ దేశాలలోను. అమెరికాలోను పర్యటించారు, మొన్న నృత్యం చేయడానికి కాలిఫోర్నియా వెళ్ళగా, ప్రథమ ప్రదర్శన ఆయిందో, లేదో అయనకు నుస్తీచేసింది. మొదట అది గుండెజబ్బు అనుకున్నారుగాని, తరువాత మెదడులో రక్తనాళం బద్దలైందని తేలింది. అవ్వాడవచ్చి బ్రతకడం కష్టమే, అయినా శ్రీ ఉదయశంకర్ ఆ ప్రమాదాన్ని అధిగమించారు.

శ్రీ ఉదయశంకర్ రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో జన్మించారు. అయన తల్లిదండ్రులు బెంగాలీలు. ఉదయపూర్‌లో జన్మించినందున తమ కుమారునికి వారు ఉదయశంకర్ అని పేరుపెట్టారు. ఉదయశంకర్ తండ్రి శ్యామ్‌శంకర్ ఒక సంస్థానాధీశునికి విద్యా సలహాదారుగాను, మంత్రిగాను పనిచేశారు. అయితే, కుమారుడు పుట్టినప్పుడు తండ్రి అడుగుజాడలను అనుసరించలేదు. ఆ రోజులలో పగవారు నృత్యం చేయడమంటే సాధారణ విషయంకాదు. ఉదయశంకర్ సోదరుడు రవిశంకర్ కూడా మొదట అన్నగారి నృత్య బృందంలో చేరి కొంతకాలం పని చేసి, తరువాత సితారా నేర్చుకుని ప్రపంచ ప్రఖ్యాతుడైనాడు

సర్ రోథెన్‌స్టీన్ వద్ద చిత్రలేఖనం నేర్చుకొనడానికి శ్రీ ఉదయశంకర్ లండన్ వెళ్ళారు, 46 సంవత్సరాల క్రితం అప్పుడే ఆయన తన ప్రథమ ప్రదర్శన మిచ్చారు. ఆ తర్వాత అయన ప్రసిద్ధ రష్యన్ నర్తకి అణాపావోవాను కలుసుకుని భారతీయ కథా వస్తువుల రెండు నృత్య రూపకాలను ఇద్దరు కలిసి ప్రదర్శించారు. దానిలో ఉదయశంకర్ కృష్ణుడుగాను, పావ్లోవా రాధగాను అభినయించారు. ఈ నృత్యరూపకం లండన్ రాయల్ ఓపెరాహౌస్‌లో ప్రదర్శించబడినప్పుడు అది విమర్శకుల ప్రశంసలను విశేషంగాపొందింది. వీరిద్దరు అరూపమైన కాలను కెనడా అమెరికాలలోకూడా ప్రదర్శించారు.

తరువాత ఆయన సొంతంగా ఒక నృత్యబృందాన్ని ఏర్పాటు చేసుకుని, యూరప్‌దేశాలని పర్యటించారు. 1938 లో ఆయన ఇండియా తిరిగివచ్చి అల్మోరాలో ఒక సాంస్కృతిక కేంద్రాన్ని నెలకొల్పి, కొన్ని నృత్యరూపకాలను రూపొందించారు. వాటిలో "లెబర్ అండ్ మెషినరీ" "దారిద్ర్యం అఫ్ ఇండియా" అన్నవి ప్రపంచప్రఖ్యాతిని పొందాయి శ్రీ ఉదయశంకర్ "కల్పన" అనే నృత్యప్రధానమైన చిత్రాన్ని తీసిన సంగతి కూడా అందరికీ తెలిసిందే.

పాశ్చాత్యుల "బాలె" నృత్య విధానాన్ని భారతీయ నృత్యానికి, సంగీతానికి అనుగుణంగా మలచడం, భారతీయ నృత్యరీతిని పాశ్చాత్యులకు బాగా పరిచయం చేయడం. ఇవి మన నాట్యరంగానికి ఉదయశంకర్ చేసిన దోహదాలు.

ఆయన తన నృత్య బృందంలోని అందాల రాణి అమలను వివాహం చేసుకున్నారు.

మొన్న డిసెంబరు 10 వ తేదీకి ఉదయశంకర్‌కు 68 సంవత్సరాలు పూర్తి అయ్యాయి.

—టి.

పూయిబ్లో సిబ్బంది శాండియాగో రాక

విమానాశ్రయంలో ఘన స్వాగతం

శాన్‌డియాగో (కాలిఫోర్నియా, డిసెంబర్ 25 — ఉత్తర కొరియాలో పైదులో 335 రోజులు వున్న అమెరికన్ గూఢచారి ఒక పూయిబ్లో సిబ్బంది నిన్న ఇక్కడకు వచ్చారు.

ఈ సిబ్బంది 82 మందిని రెండు విమానాలు నిన్న ఇక్కడకు తీసుకొనివచ్చినవి.

ఆ విమానాలు దిగగానేఆ సిబ్బంది కుటుంబసభ్యులు 170 మంది వారికి విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

విమానాశ్రయం సమీపంలో 300 మంది పత్రికా విలేకరులు సిబ్బంది కోసం నిరీక్షిస్తూ వున్నారు.

పూయిబ్లో సిబ్బంది విమానాశ్రయంలో దిగగానే వారిని కారులో శాన్‌డియాగో నౌకాదళం అస్పత్రికి తీసుకొని వెళ్ళారు.

ఉత్తర కొరియా దౌర్జన్యం: జాన్సన్ ఆందోళన

వాషింగ్టన్, డిసెంబర్ 25— పూయ

అల్పసంఖ్యాక భాషా వర్గాలవారికి మాతృభాషలో విద్యాబోధన

—శ్రీ పి. వి. నరసింహారావు సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 —

భాషాపరమైన అల్పసంఖ్యాకవర్గంవారి పిల్లలకు మాతృభాషలో విద్యా బోధన సౌకర్యాలను కల్పించడానికి అన్ని రాష్ట్రాలు ప్రయత్నించాలని ఆంధ్ర విద్యా శాఖ మంత్రి శ్రీ పి వి. నరసింహారావు కోరారు.

ఆయన ఇక్కడ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ, కొన్ని రాష్ట్రాలలో అల్పసంఖ్యాక భాషా వర్గాలవారికి ప్రస్తుతం వున్న సౌకర్యాలను తొలగించాలనుకోవడం పట్ల తమ ప్రభుత్వం ఆందోళన చెందుతున్నట్టు పేర్కొన్నారు.

నేను పేర్లు చెప్పకూడదని కాని ఆంధ్రకు చెందిన పార్లమెంటు సభ్యులు కొందరు తమిళనాడులో ప్రస్తుతం వున్న తెలుగు పాఠశాలలను మూసివేయనున్నట్టు ఒక సభలో ఫిర్యాదుచేశారు.

ఈ సందర్భంలో మా స్వంత రాష్ట్రంతో పాటు, కొన్ని రాష్ట్రాలు మిక్కిలి విశాల దృక్పథంతో చూస్తున్నాయి. భాషా పరంగా అల్పసంఖ్యాకులయిన వారికోసం మేము ఉర్దూ, తమిళం, ఒరియా మరాఠీ పాఠశాలలను నడుపుతున్నాము. అయితే కొన్ని రాష్ట్రాలు మాత్రం ఈ విధానాలను అవలంబించకపోగా లోగడ వున్న సౌకర్యాలనే తీసివేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

విశాల దృక్పథంతో వ్యవహరించని రాష్ట్రాలవల్ల ఏర్పడిన సమస్యలను అఖిల భారత విధానం ప్రాతిపదికగా పరిష్కరించడానికి త్వరపడాలని. ఆయన సూచించారు.

పత్రికా సమావేశానికి హాజరయిన శ్రీ జె. వి. నాయక్ ఈ సమస్యను విద్యా వ్యవహారాలపై కేంద్ర సలహా మండలి తదుపరి సమావేశంలో చర్చకు తీసుకురాగలనని చెప్పారు.

రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలను చట్టబద్ధంగా క్రమబద్ధం చేయడానికి ఉద్దేశించిన బిల్లును రాష్ట్ర శాసనసభ వచ్చే సమావేశకాలంలో తాను ప్రవేశపెట్టగలనని శ్రీ నరసింహారావు వెల్లడించారు.

ఈ అంశంపై వ్యాఖ్యానిస్తూ కేంద్ర విద్యామంత్రి సలహాదారు శ్రీ నాయక్ ఇట్టి బిల్లువల్ల అడ్‌హాక్ విధానంలో విద్యా నిర్వహణ జరుగుతున్న పరిస్థితిని అంతమొందించగలదని తెలియజేశారు.

ఆంధ్రలో ఇది విజయవంతమైనవత్తంలో దీనిని తక్కిన రాష్ట్రాలు కూడా అనుసరించేట్టు చేయడానికి కేంద్రం ప్రయత్నించగలదని శ్రీ నాయక్ పేర్కొన్నారు.

రాష్ట్రంలో విద్యావ్యాప్తి నిమిత్తం 15 సంవత్సరాల బృహత్ప్రణాళిక సిద్ధం చేయడానికి ఆంధ్రప్రభుత్వం చేసిన నిర్ణయంపట్ల శ్రీ నాయక్ హర్షం వెలిబుచ్చారు.

రాష్ట్రంలోని విద్యాశాఖ బడ్జెట్టులో కోత విధించి దానిని నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వినియోగించడం మూలంగా ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో సాధిస్తున్న ప్రగతికి ఆటంకం ఏర్పడినట్టు ఆయన చెప్పారు. అయితే ఇప్పుడు ఉద్దేశించిన ప్రణాళిక ప్రస్తుత పరిస్థితిని తొలగించి విద్యావ్యాప్తి పెరిగేట్టు చేయగలదని శ్రీ నాయక్ వెల్లడించారు.

కర్నూలు జిల్లాలోని ప్రాథమిక పాఠశాలలు పనిచేసే తీరుపై శ్రీ నాయక్ పరిశీలన జరుపుతున్నారని జిల్లా ప్రాథమిక విద్యాభివృద్ధికి సహాయం చేయగల ప్రాజెక్టును అయన ప్రతిపాదించగలరని శ్రీ నరసింహారావు వెల్లడించారు.

కర్నూలుజిల్లాలో చేపట్టనున్న పైలట్ ప్రాజెక్టువల్ల సమకూడిన అనుభవంతో రాష్ట్రంలో ముందుముందు ప్రాథమికవిద్యా సౌకర్యాల విస్తరణ కార్యక్రమాన్ని అమలుపరచడంలో ప్రభుత్వానికి సహాయకారి కాగలదని విద్యామంత్రి చెప్పారు.

"కొత్త పాఠశాలను మేళవించి కవితా రచన చేయాలి"

శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 25 — కొత్త పాఠశాల రచయితలతో కవితా రచనచేయాలి. రాజ్య నిర్వహణ ఎంత బాధ్యతాయుతమైనదో, కవితా రచన అంత కష్టసాధ్యమైనది అని సుప్రసిద్ధ కవిపండితులు శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రి అన్నారు.

స్థానిక భద్రుకాళాశాలలో జరిగిన హేమంత కవిసమ్మేళనాన్ని ప్రారంభిస్తూ ఆయన ఈ మాటలు అన్నారు.

సమ్మేళనానికి ఎన్. టి. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సి. వి. రామకృష్ణారావు అధ్యక్షత వహించారు.

కళాశాల సారస్వత సమితి అధ్యక్షులు శ్రీ బుచ్చిరాజు కవులను పుష్పమాలాలంకృతులను చేయగా. గౌరవాధ్యక్షులు శ్రీ రాజేంద్రప్రసాద్ వందన సమర్పణ చేశారు.

హైకోర్టు శీతాకాల శలవులు

జనవరి అరుసుంచి 17 వరకు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 25 — శీతాకాల శలవుల మూలంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జనవరి అరు నుంచి 17 వరకు మూసివేయబడుతుంది.

కొత్త సంవత్సరంలో హైకోర్టుకు ఏప్రిల్ 26 నుంచి జూన్ అరువరకు వేసవి శలవులుంటాయి. దసరా శలవులు అక్టోబర్ 21 నుంచి 24 వరకు వుంటాయి.

టెండరు నోటీసు

బి. ఎస్. బి. స్పెసిఫికేషన్ నెం. 278/1951 స్థిరీకరిస్తున్న 2 పై 12 గేజ్ పైప్ గాల్వనైజ్‌డ్ బరస్ వార్పుడ్ తీగ. 3 అంగుళములు వార్పుడ్ వ్రేసింగ్‌తో 4 పాయింట్లుగల 14 గేజ్ పాయింట్ తీగ. రు. 20,000 వ్యయమగును. సరఫరాచేసే నిమిత్తం దిగువ సంతకముచేసినవారినుండి తేదీ 2.1.1969 మధ్యాహ్నం గం. 2లు వరకు పిలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములు మరియు షరతుల కొరకు క్రింద సంతకంచేసినవారికి దరఖాస్తు చేయుండి. టెండర్లు ది 2.1.1969 తేదీ పాదుంత్రం గం. 4 లకు తెరువబడును.

కె. జగన్మోహనరావు,
డివిజనల్ పారెస్టు ఆఫీసర్,
మహబూబ్‌నగర్.

ఆంధ్రప్రదేశ ప్రభుత్వము

టెండరు నోటీసు

(కాల వ్యవధి తగ్గింపు)

పనిపేరు: శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం తాలూకా బుడుపాడుకు సమీపములో రావాడ గ్రామమువద్ద వాట్టిగెడ్డ రిజర్వాయరు పథకంలో లెఫ్ట్‌బ్యాంక్ ఎల్.ఎస్. 2150' వద్ద ఒకటి, రైట్‌బ్యాంక్ ఎల్.ఎస్. 5550' వద్ద ఒకటి మొత్తంరెండు హెడ్‌స్లూయిస్‌ల నిర్మాణం.

పై పనికి సంబంధించిన టెండర్ల స్వీకరణ గడువు 18.1.69 సాయంకాలము నాలుగు గంటల వరకు తగ్గించడమైనది.

అదే రోజు సాయంత్రము నాలుగున్నర గంటలకు టెండరు పి డబ్ల్యు.డి. వాల్తేరు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీరు వారిచే తెరువబడును. షెడ్యూల్స్ 6.1.69 నుండి 10.1.69 వరకు లభ్యమవుతాయి. షెడ్యూల్స్ కొరకు పంపే దరఖాస్తులను "పి. డబ్ల్యు III "ఓ. అర్." ఎకౌంటులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.డబ్ల్యు డి. విజయనగరంవారి పేర ప్రతి షెడ్యూలుకు రు. 20.00లకు ధర చెల్లించి ట్రెజరీ చలాన్ తీసికొని దరఖాస్తులోబాటు 6.1.1969 తేదీ వాటికి చేసినట్లు పంపాలి.

ఎర్నెస్టుమనీ డిపాజిట్ రు. 11,500/- తక్కిన నిబంధనలలో మార్పులేదు.

(సం) జి. సుబ్బారావు.
సూపరింటెండింగు ఇంజనీరు,
వాల్తేరు సర్కిలు, పి.డబ్ల్యు.డి.
విశాఖపట్నం—2.



కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఢిల్లీలో చేసిన విందులో గుంటూరులోని పొగాకు ఉత్పత్తిదార్లు, ఎగుమతిదార్లు కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్‌ను కలుసుకున్నప్పటి చిత్రం.

రాష్ట్రంలో యాత్రా కేంద్రాల అభివృద్ధికి చర్యలు

యాత్రా వారోత్సవాలను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

త్వరలో "కౌన్సిల్" ఏర్పాటు చేయనున్నట్టు సమాచారశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 25 —

జూబిలీ హాలులో ఏర్పాటుచేసిన టూరిస్టు ఎగిబిషన్‌కు, టూరిస్టు వారోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ, సమాచారశాఖ రాష్ట్రంలో అనేక యాత్రా కేంద్రాల అభివృద్ధిని ఒకే పర్యాయం చేపట్టడానికి బదులుగా, ఒకటి లేదా రెండు కేంద్రాలను చేపట్టి వాటిని పూర్తిగా అభివృద్ధి చేయాలని సూచించారు.

ప్రపంచ యాత్రికులను ఆకర్షించడానికి బృహత్తరమైన నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రాంతాన్ని యాత్రా కేంద్రంగా అభివృద్ధి చేయవచ్చునని, నాగార్జునసాగర్, శ్రీశైలం పర్యాగల ప్రాంతాన్ని కూడా యాత్రా కేంద్రంగా అభివృద్ధి చేయవచ్చునని ముఖ్యమంత్రి సూచించారు.

సభకు అధ్యక్షత వహించిన సమాచార శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చైర్మన్‌గా త్వరలో ఒక "యాత్రాభివృద్ధి మండలి"ని ఏర్పాటు చేయడం జరగగలదని వెల్లడించారు.

తొలుత సమాచార శాఖ డైరెక్టర్ శ్రీ భమిడిపాటి కుక్కుటేశ్వరరావు స్వాగతం చెప్పారు. మహారాష్ట్ర కరణ్ వందన సమర్పణ గావించారు.

నేడు అత్యంత అవశ్యకమైన జాతీయ సమైక్యతకు రాష్ట్రాల మధ్య రాకపోకలు తోడ్పడగలవు కనుక విలాస యాత్రలను ప్రోత్సహించి తీరవలెనని ముఖ్యమంత్రి నేడు అభిప్రాయపడ్డారు.

అయన ఇక్కడి టూరిస్టు ఎగ్జిబిషన్‌ను, వారోత్సవాలను ప్రారంభిస్తూ ప్రపంచ మంతటా యాత్రలు జరపడం అన్నది ముఖ్యంగా పరిగణించబడుతున్నదని, ప్రతి రాష్ట్రం పట్టుదలతో యాత్రలను ప్రోత్సహించాలని. పెక్కు కారణాంచేత అభివృద్ధి చేయవలసినంతగా చేయలేక పోతున్నాయని అన్నారు.

వైజ్ఞానిక శాస్త్రం సాధించిన పురోగతి వలన యెప్పుడో అంతరాలు తగ్గిపోయిన ఈ ప్రపంచంలో ఇంకా వ్యత్యాసాలు సమసిపోగలవని, తుదకు "ఏకప్రపంచ" సిద్ధాంతం నిజం కాగల నుదినం రాగలదన్న విశ్వాసం వుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ప్రపంచంగా మానవ సంతతి జీవించి వ్యక్తిత్వాలను పెంచుకొంటూ పుండాలంటే అభివృద్ధి నిరంతరం కొనసాగవలసిందేనని కులాలు, జాతులు వేరైనా ఏమైనా మానవ సంతతి ఒకటే కావాలని, అప్పుడే మనిషి తోటి మనిషిని మన్ననతో చూడగలడని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

ఈ మార్గంలోనే రాష్ట్ర ప్రజలు పురోగమిస్తున్నారని, ఇబ్బందులు ఎన్నివున్నా తనకు, తన ప్రభుత్వానికి నైతిక సమర్థన కావాలని అయన విజ్ఞప్తిచేశారు

అయన ఇంకా ఇలా అన్నారు:

"ఇబ్బందులు. రెప్పగొడుగులాగు దూరదృష్టిలేకపోవడమే, దేశం వేగంగాను గౌరవంతోను పురోగమించాలంటే విశాల దృక్పథంతో ఆలోచించి ప్రజలకు మార్గదర్శకం కావాలి అది ఒక్కటే వాస్తవమైన, అమూల్యమైన విలువను దేశానికి ప్రసాదించగలదు.

ప్రతి సంవత్సరం ఒకటి లేక రెండు ప్రాంతాలను టూరిస్టు కేంద్రాలుగా చేయడం జరుగుతుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు.

నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం నిపుణులతోను, విదేశీయులతోనుసంప్రతింపగలదని. యాత్రికులకు అన్ని వసతులు ఏర్పడగలవని. ఇటీవల కొన్ని అడవులు విదేశీయులను ఆకర్షించడానికి వేటకు వదలివేయబడినాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

హైదరాబాద్ కేంద్రంగా 20 మైళ్ళలో పచ్చమ్యగ రక్షణ కేంద్రాన్ని నెలకొల్పవచ్చునని అయన అన్నారు.

హైదరాబాద్ నగరంలో మంచి హోటళ్లు తక్షణావసరమని, హోటల్స్ కట్టడానికి హుస్సేన్ సాగర్‌లోబాటు పది ఎకరాల స్థలాన్ని "టూరిస్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా"కు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సంతర్పించిందని అయన అన్నారు.

స్థలానికి రాష్ట్ర ప్రభుత్వం డబ్బు ఏమీ తీసుకోదని. అయితే, విలువకట్టి భాగస్వామ్యం తీసుకొంటుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

జనసంబంధ శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షోపన్యాసంచేస్తూ ప్రతి సంవత్సరం ఒకటి లేక రెండు ప్రాంతాలను చేపట్టి యాత్రాస్థలాలుగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి అభిప్రాయంతో ఏకీభవించారు.

విహార యాత్రలను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం డిసెంబరు చివరి వారంలో టూరిస్టు వారోత్సవాలు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిందని. ఈ సంవత్సరం హైదరాబాద్‌లో సహా విశాఖపట్టణం. వరంగల్లు, తిరుపతి, విజయవాడలలో టూరిస్టు వారోత్సవాలు జరుగుతున్నాయని శ్రీ కొండా లక్ష్మణ్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ యాత్రల ప్రోత్సాహక మండలి ఒకటి ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏర్పడగలదని, ఆ మండలి నెల రోజులలో సమావేశం కాగలదని, అన్నటికి వివరాలు పరిశీలించబడతాయని జనసంబంధ శాఖ మంత్రి అన్నారు.

ప్రతి సంవత్సరం వారోత్సవాలు ప్రారంభం కాగానే శాసనసభలోసహా అన్ని ప్రభుత్వ భవనాలను దీపాలతో అలంకరిస్తారని. హోటళ్ళను దీపాలతో అలంకరించడానికి హోటలు యజమానులు అంగీకరించినా మొత్తం ఇతర భవనాల ఖర్చులు ఎవరు భరించాలన్నది ప్రశ్న అని కొండా లక్ష్మణ్ అన్నారు.

వారోత్సవాల సమయంలో విద్యుత్ రేట్లను తగ్గించవలసిందని హోటలు యజమానులు కోరారని అయన అన్నారు.

ఈ విషయాన్ని పరిశీలించ వలసిందని శ్రీ కొండా లక్ష్మణ్ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

జనసంబంధశాఖ కూడా విద్యుత్ రేట్ల తగ్గింపు విషయంలో విద్యుత్ బోర్డును కోరినట్టు, ముఖ్యమంత్రి తమ పలుకుబడిని ఉపయోగించినట్టయితే తప్పక రేట్ల తగ్గింపు సాధించగలమని అయన అన్నారు.

జనసంబంధ శాఖ సహాయ సంచాలకులు మహారాజ కరణ్ వందనసమర్పణ చేశారు.

అనంతరం సాంస్కృతికకార్యక్రమాలు జరిగాయి.

అవసరంలేకనే భిక్షుక వృత్తి పట్టిన పిల్లలు

హైదరాబాద్‌లో విచిత్ర సంఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 25 — మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన పన్నెండేండ్ల బాలుడు, తొమ్మిదేండ్ల బాలిక, అయిదేళ్ళ పిల్లవాడు నగరంలో రద్దీగా వుండే బస్సు స్టాండులవద్ద ఉంచ వృత్తికి పాల్పడిన సంగతి నిన్న ఇక్కడ నిల్లల నేరనిరోధక శాఖ సిబ్బంది జరిపిన అరెస్టుల వలన తెలిసినది.

ఉత్రంగా దుస్తులు ధరించిన ఈ పిల్లలు సాయంత్ర సమయాలలో రద్దీగా వుండే రోడ్ల వెంట తిరుగుతూ వుంటారు. వదాన్యుడు, లేదికగా మోసగించబడే వాచెవ దైనా కనిపించగానే తమ తల్లిదండ్రులు కొనుక్కొనిరమ్మని ఇచ్చిన డబ్బులు ఎవరో దొంగిలించినట్టుగాని లేక పోయినట్టుగాగాని జాలి పుట్టించేటట్టు ఒక కట్టు కథ చెబుతారు.

ఈ ముగ్గురు పిల్లల తండ్రిని పిల్లల నేరనిరోధక శాఖవారు విలువనంగా తమ పిల్లల ప్రవర్తన పట్ల అతడు ఆశ్చర్యం ప్రకటించాడట.

ఆ పిల్లలకు తల్లి అయిన తన భార్యకూడా టీచర్‌గా పనిచేస్తున్నదని, తాను కూడా మంచి ఉద్యోగంలోనే వున్నానని, తమ ఇద్దరి నెలసరి సంపాదన అయిదు వందలకు పైగా వున్నదని అన్నాడట.

పోలీసులు ఆ తండ్రిని హెచ్చరించి పిల్లలను అదుపులో పెట్టుకొనవలసిందని సూచించినట్టు తెలుస్తున్నది.

విజయవాడలో నంబూరి శ్రీనివాసరావు మృతికి సంతాపసభ

విజయవాడ, డిసెంబరు 25 — శ్రీ నంబూరి శ్రీనివాసరావు ఆకాల మరణానికి సానుభూతి తెలుపుతూ శ్రీ టి. అమృతరావు అధ్యక్షతన ఇక్కడ లబ్బీపేట హరిజనవాడలో సంతాపసభ జరిగినది.

ఈ బండెడ్డి వీరయ్య ప్రసంగించారు.

జపాన్‌లోని 50 అమెరికన్ సైనిక స్థావరాలు

నిర్వహణకు వాషింగ్టన్ కొత్త పథకం

టోక్యో, డిసెంబర్ 25 — జపాన్‌లోని అమెరికా సైనిక సౌకర్యాలలో మూడవవంతు మేరకు వున్న సుమారు 50 అమెరికన్ స్థావరాలను జపాన్‌కైనా అప్పగించాలనీ, లేదా ఉభయ దేశాలు సంయుక్తంగా వినియోగించాలని. లేదా స్థావరాలను కొత్త ప్రదేశాలకు మార్చడంగాని లేదా మూసివేయడంగాని జరగాలని సూచించే ఒక పథకాన్ని అమెరికా మొన్న జపాన్‌కు సూచించింది.

అమెరికా-జపాన్ భద్రతకు సంబంధించిన సంప్రతింపుల సంఘం సమావేశం ముగిసిన పిదప "ఒక పత్రికా గోష్ఠిలో ఈ పథకాన్ని ప్రకటించడం జరిగింది.

జపాన్‌లోని అమెరికా రాయబారి అలెక్సిస్ జాన్సన్, ఒకినావాలోని అమెరికన్ దేశాల ప్రధానాధికారి అడ్మిరల్ జాన్ జెక్వీన్, జపాన్ విదేశాంగ మంత్రి శ్రీ కియాబి అబి, జపాన్ రక్షణ సంస్థ డైరెక్టర్ కియాబి అరియాలు సంప్రతింపుల సంఘం సమావేశానికి హాజరయ్యారు.

అమెరికన్ సైనికుల యుద్ధవిరమణ ఉల్లంఘనలు

24 న ఏడుసార్లు కాల్పులు జరపగా 10 మంది పౌరులు మరణించినారట

సైగాన్, డిసెంబర్ 25 —

వియత్కాంగ్ గెరిల్లాలు తమంతటతాము ప్రకటించిన క్రిస్మస్ యుద్ధ విరమణకు నిన్న మొదటి రోజున కనీసం ఏడుసార్లు ఉల్లంఘించినట్టు దక్షిణ వియత్నాం సైనిక ప్రతినిధి ప్రకటించారు.

దక్షిణ వియత్నాం వివిధ ప్రాంతాలలో గెరిల్లాలు నిన్న ఇచ్చిన దాడులలో పది మంది ప్రజలు మరణించారని, 41 మంది గాయపడినారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ దాడులు ఎక్కువగా వియత్కాంగ్ గెరిల్లాల యుద్ధవిరమణ ప్రారంభమైన తర్వాత జరిగినవేనని అయన అన్నాడు.

అమెరికా సైనికుల యుద్ధవిరమణ భారతకాలమానం ప్రకారం నిన్న సాయంత్రము 6.00 గంటలకు ప్రారంభమైనదని సైనిక ప్రతినిధి ధ్రువీకరించాడు.

నిన్న సాయంత్రం అరుగంటలకు సేనలకు స్పష్టమైన ఆదేశాలు దాఖలుచేయడం జరగలేదుకాని యుద్ధ విరమణ ఆరుగంటలకు అమలులోకి రాగలదని అనుకుంటున్నారు.

వియత్కాంగ్ గెరిల్లాలు డిసెంబర్ 24 అర్ధరాత్రి నుంచి 27 వ తేదీ అర్ధరాత్రి దాకకు యుద్ధవిరమణ అమలు జరపగలమని ప్రకటించారు.

క్రిస్మస్ యుద్ధవిరమణ మొదటి 4 గంటలలో ఉత్తర వియత్నాం సైనికులు రెండు సార్లు దాడి జరిపినట్టుం అమెరికా సైనిక ప్రతినిధి తెలియజేశారు.

సైగాన్‌కు వాయవ్యదిశగా 40 మైళ్ళ దూరంలో ఏర్పాటు చేసిన శిబిరం పైకి ఉత్తర వియత్నాం సైనికులు కాల్పులు జరపగా ఏడుగురు అమెరికన్ సైనికులు గాయపడినారు.

ఈ కాల్పులను ప్రతిగా అమెరికన్‌లు ఎదురు కాల్పులు జరిపారని కూడా అయన చెప్పారు.

డ్జాంగ్ రాష్ట్రంపై నిన్న ఉత్తర వియత్నాం సైనికులు చెప్పిన దాడి జరిపారని కూడా అయన తెలియజేశారు.

ఈ దాడిలో ప్రజలు సైనికులు నలుగురు, ఒక పౌరుడు గాయపడినట్టు అమెరికా సైనిక ప్రతినిధి చెప్పిందాడు.

శాంతిసాధనపట్ల అమెరికన్ సెనెటర్ ఆసక్తి

వాషింగ్టన్, డిసెంబర్ 25 — వియత్నాం శాంతి చర్చలు పిస్సర్ల ప్రాతిపదికపై ప్రారంభించడంలో జరుగుతున్న జాప్యం పట్ల సెనెట్ విదేశాంగ వ్యవహారాల సంఘం సభ్యుడు జాన్ స్పార్క్‌మన్ ఆందోళన వెలిబుచ్చారు.

ప్రమాదాల తీరాలలో పయనించే రోదసీ నౌక

కేప్‌కెనెడీ, డిసెంబర్ 25 — గంటకు 40,000 కిలోమీటర్ల వేగంతో మానవుడు ప్రప్రథమంగా భూమి ఆకర్షణ శక్తిని అధిగమించి భూమండలం చుట్టూ ఆవరించి వున్న వాన్ అలెన్ రేడియో కార్మిక మండలానికి అవతలికి పయనించాడు.

అంతేకాదు. సూర్యమండలం రేడియేషన్ మన్నుడు విజయవంతంగా ఎదుర్కొని, అనాదిగా మానవాళికి అనూహ్యమైన చంద్రుని అవలి వైపుకు వెళ్లగలిగాడు.

అయితే ఆపోలో-8 రోదసీ యాత్రలో ఇంకెన్నో మహోన్నతదశలు ముందున్నాయి. నిజంగా ప్రమాదాల తీరాలను ముందుముందు అధిగమించవలసి వున్నది. వచ్చే మూడు రోజులు అత్యంత ప్రమాద భరితమైనవి.

అపోలో రోదసీ నౌక భూమండల వాతావరణంలో ప్రవేశించినప్పుడు మరొక తీవ్ర ప్రమాదాన్ని ఎదుర్కొనవలసివుంటుంది.

విషాద పరిణామాల దారుణ మూతలలో ఒక్క విజయం ఆరంభమైయింది. విషాద, విజయోత్సవాలలో నిమిత్తం లేకుండా మనుగడ యాత్రికులు తమ విధులను నిర్వహించడంలో నిమగ్నులయి వున్నారు. ఈ చిహ్నాలు వారివారిదాటులకు వచ్చినట్టు కన్పించడం లేదు.

రక్షణశాఖ ఉన్నతోద్యోగి సతీమణి ఆత్మహత్య

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 — రక్షణ మంత్రిత్వశాఖలో డైరెక్టరుగాపనిచేస్తున్న శ్రీ ఎన్. దాలమ్బ్రహ్మణ్యం సతీమణి శ్రీమతి కల్పకం దాలమ్బ్రహ్మణ్యం నిన్నరాత్రితమ క్వార్టర్లోని భవనంలో మరణించివున్నది.

కుటుంబ కలతలవల్ల నిద్రమాత్రలు ఎక్కువగా తీసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు అనుమానిస్తున్నారు.

మీదాకలి సహాయం లేకుండానే. పిల్లలబట్టలు జిగులతో పోలాయి

మీ చాకిలితోపాటు, మిక్చర్ డ్రింక్ కూడా కలిస్తే ఇక మీ బాధకు అంతువుండదు. అంచాత, పిల్లలకు బట్టలు కుట్టించేముందు, చిట్టమైన, మన్నే వస్త్రాలు ఎంచుకొనేముందు దానిమీద "సాన్‌ఫరైజ్డ్" గుర్తు వుందో లేదో చూసుకొనండి.

ప్రపంచమంతా ప్రఖ్యాతిగాంచిన, భారతీయ వస్త్రాల ఎగుమతిని కూడా [illegible] గ్రహిస్తున్న ఈ ప్రఖ్యాత ట్రేడ్‌మార్కు బట్టలు కుంగకుండ [illegible]టానికి మీ గ్యారంటీ దినమీదనే ఆధారపడండి. "సాన్‌ఫరైజ్డ్" గుర్తుగల బట్టలను కుట్టించడానికి ముందు నాసబెట్టనక్కర్లేదు. మీరు కొనే ప్రతి గుడ్డ మీదా ఈ గుర్తు వుండేలాగు చూడండి.

SANFORIZED
REGD TD MK

పీరోడి & కం. ఇన్ కార్పొరేటెడ్ (పరిమిత లయబిలిటీతో అమెరికాలో ఇన్ కార్పొరేట్ చేయబడినది) విడుదల చేసినది. "సాన్‌ఫరైజ్డ్" రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కుకు వీరు యజమానులు. ఈ యజమాని, పరీక్షించబడిన వస్త్రాలు తామూ లేక రిజిస్టరు చేయబడినవారు ఉపయోగించడానికి అనుమతిస్తారు.

msa.SAN..6629 TEL

సమితి సంఘంలో భారతీయునికి సభ్యత్వం

న్యూయార్క్, డిసెంబర్ 25 — ద్వితీయ అభివృద్ధి దశాబ్దానికి పథకాలు రూపొందించే సమితి సంఘం ఏర్పడిన నిపుణుల సంఘంలో ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె. ఎన్. రాజుకు సభ్యత్వం లభించింది.

1966లో ఏర్పడిన ఈ నిపుణుల సంఘంలో 18 మందికి సభ్యత్వం వుంటుంది.

మధ్యంతరం ఎన్నికలలో కాంగ్రెసు విజయావకాశాలు

హెచ్చుగా వున్నట్టు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో పలువురి అభిప్రాయం

న్యూఢిల్లీ. డిసెంబర్ 24—

పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, బీహార్, పంజాబ్‌లలోని మధ్యంతరం ఎన్నికలలో పార్టీ విజయావకాశాల పట్ల సీనియర్ కాంగ్రెసు ఎం పి లు నేడు ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

మధ్యంతరం ఎన్నికలలో విజయావకాశాలు, ఎన్నికల ప్రచారానికి ఏర్పాట్లను గురించి నేడిక్కడ జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సమావేశంలో సమీక్షించడం జరిగింది

నాలుగు రాష్ట్రాలలో ఎరిస్థితిని గురించి ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శులు శ్రీసాదిక్ అలీ, డాక్టర్ శంకరదయాళ్‌శర్మలు సమీక్షించినట్టు తెలుస్తున్నది

ప్రస్తుతమున్న అవకాశాలను ఏవిధంగా దెబ్బతీసకుండా తగు చర్యలు గైకొనే విషయంలోనే, నాలుగు రాష్ట్రాలలో కాంగ్రెసు పూర్తిమెజారిటీతో గెలుపొందడానికిఎక్కువ అవకాశాలున్నట్టు కార్యవర్గం అంగీకరించింది.

అత్యంత ప్రధానమైన అనేక సమస్యలపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనాలని ఈ సందర్భంగా హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ నొక్కి చెప్పాడు

బీహార్‌లో ఎన్నికల ప్రచారం ప్రారంభమైతే, పార్టీలో ఏర్పడిన విభేదాలు సమసిపోగలవని శ్రీ సాదిక్ అలీ వివరించినట్టు తెలుస్తున్నది.

రాష్ట్ర నాయకులు పూర్తిగా సహకరించగలరన్న ప్రగాఢ విశ్వాసాన్ని సభ్యులు వ్యక్తంచేశారు.

పార్టీ విజయావకాశాలపై రాష్ట్ర నాయకుల వైఖరి ప్రభావం ఎక్కువగా వుండగలదన్న అభిప్రాయాన్ని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ శివాజీరావు దేశముఖ్ వ్యక్తంచేశారు.

సెప్టెంబర్ 19 సమ్మె తరువాత ఏర్పడిన సమస్యలు

శ్రీ చవాన్‌తో కేంద్రం ఉద్యోగుల నాయకుల చర్చలు

న్యూఢిల్లీ. డిసెంబర్ 24— సెప్టెంబర్ 19 న కేంద్ర ప్రభుత్వోద్యోగులు సమ్మె చేసిన తరువాత ఏర్పడిన సమస్యల విషయమై ముగ్గురు కేంద్ర ప్రభుత్వోద్యోగుల నాయకులు శ్రీ వాచే, శ్రీ మధుసూదన్, శ్రీ జ్ఞానయ్యలు నేడు హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను కలుసుకొని చర్చలు జరిపారు.

కాబినెట్ సెక్రటరీ శ్రీ డి, ఎస్, జోషి అధ్యక్షతన 27 వ తేదీన ఇక్కడ సంయుక్త సంప్రతింపుల యంత్రాంగం జాతీయమండలి సమావేశం జరగబోవు సందర్భంగా, నేడు ఈ చర్చలు జరగంట నేపు జరిగినవి.

మూలవేతనంలో కరవుభత్యం విలీనం సమస్యను గురించి 27 న సంయుక్తసంప్రతింపులయంత్రాంగం చర్చించవలసివుంది.

శ్రీ ఎడ్వర్డ్ గుబేర్

పుదుచ్చేరి మునిసిపాలిటీ మేయర్‌గా ఎన్నిక

పుదుచ్చేరి. డిసెంబర్ 24— పుదుచ్చేరి ప్రదేశ ముఖ్యోత్ర కజగం నాయకుడు శ్రీ ఎడ్వర్డ్ గుబేర్ నేడు పుదుచ్చేరి మునిసిపాలిటీ మేయర్‌గా ఎన్నికయ్యాడు.

ఒకేఒక కాంగ్రెసు సభ్యునితో సహా మొత్తం 18మంది సభ్యులు హాజరయ్యారు.

శ్రీ గుబేర్‌కు 17 ఓట్లు వచ్చాయి. ఒక బ్యాలట్ కాగితం ఖాళీగా వుండిపోయింది.

శ్రీ గుబేర్ లోగడ పుదుచ్చేరి కాంగ్రెసు ముఖ్యమంత్రిగా పనిచేస్తూ ఇటీవలే కాంగ్రెసు నుంచి వైదొలగి డి. ఎమ్. కె. లో చేరారు.

నార్లవ ప్రణాళిక

కేంద్ర రంగంలో పెట్టుబడి రు. 8300 కోట్లు

న్యూఢిల్లీ. డిసెంబర్ 24—

ప్లానింగ్ కమిషన్ నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షతన సమావేశమై నాలుగవ ప్రణాళికలో (1969-74) కేంద్ర రంగం పెట్టుబడి రు 8300 కోట్లుగా వుండాలని నిర్ణయించింది.

కేంద్ర రంగం పెట్టుబడికింద కేంద్ర పాలిత ప్రాంతాల పెట్టుబడి కూడా వుంది.

నార్లవ ప్రణాళిక ప్రథమ సంవత్సరం 1969-70 లో కేంద్ర రంగంలో పెట్టుబడి 1385 కోట్ల రూపాయల మేరకు వుండాలని ప్రణాళికా సంఘం నిర్ణయించింది. కడచిన సంవత్సరం కూడ ఇంతే పెట్టుబడి కేటాయింపు జరిగింది.

వచ్చే నార్లవ ప్రణాళికా కాలంలో వార్షిక ప్రణాళిక "ఆచరణ యుక్తమైన ప్రణాళికగా' వుంటుంది. అయిదేళ్ళలోను అయా సంవత్సరాలలో సర్దుబాట్లు చేయడానికి అనుగుణంగా ఈ ఎద్దతి ప్రవేశపెట్టడం జరిగింది.

వచ్చేనెల మొదటివారంలో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో అయా రాష్ట్రాల ప్రణాళిక స్వరూపం గురించి ప్రణాళికాసంఘం జరిపే చర్చలు ముగిసిన అనంతరం నార్లవ ప్రణాళిక సమగ్ర స్వరూపం వ్యక్తం కాగలదు.

వచ్చే నెలాఖరుకు 1969-70 వార్షిక ప్రణాళిక పెట్టుబడి కూడా వెల్లడికాగలదు

కేంద్ర రంగంలో పెట్టుబడి 8300 కోట్ల రూపాయలకు తోడు నార్లవ ప్రణాళికలో కేంద్రం రాష్ట్రాలకు 3,500 కోట్ల మేరకు సహాయం చేయడం వుండగలదు దానితో మొత్తం నార్లవ ప్రణాళికలో కేంద్రం వాటా 11 800 కోట రూపాయలు కాగలదు.

కడచిన నెలలో జరిగిన జాతీయ అభివృద్ధి మండలి చర్చలలో రాష్ట్రాల ప్రణాళికల పెట్టుబడి 6,500 కోట్ల రూపాయలుగా వుండాలని తాత్కాలికంగా నిర్ణయించారు. ఈ మొత్తం 3 500 కోట్ల రూపాయలు కూడా వున్నాయి.

వచ్చే నెలాఖరుకు జరిగే జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో నార్లవ ప్రణాళికను సమర్థించడం జరుగవచ్చు.

ప్రణాళికా సంఘం సమావేశానికి ముందు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఉపప్రధానితోను, ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ గాడ్గిల్‌తోను సంప్రతింపులు జరిపారు.

నేటి సమావేశంలో నిర్ణయాలను ఏకగ్రీవంగా గైకొన్నారు

జాతీయ ఆర్థిక వ్యవస్థ స్థితిగతుల దృష్ట్యా అయా సంవత్సరాలలో వనరుల సమీకరణకు సంబంధించిన అంశాలను పరిశీలించడం జరుగగలదని తెలుస్తున్నది.

ప్రస్తుత సంవత్సరానికి వార్షిక ప్రణాళికకు మొత్తం పెట్టుబడి రు. 2318 కోట్లుగా నిర్ణయించారు. దానిలో కేంద్ర రంగం పెట్టుబడి 1335 కోట్లు కాగా, రాష్ట్రాలలో కేటాయింపు 983 కోట్లుగా నిర్ణయించారు.

రాష్ట్ర రంగం పెట్టుబడిలో రు. 615 కోట్ల కేంద్ర సహాయం కూడా వున్నది.

1969-70 సంవత్సరానికి రాష్ట్రాలకు ఇదే విధమైన మొత్తంలో (రు. 615 కోట్లు) కేంద్ర సహాయం లభ్యంకాగలదు అయితే దాని పంపిణీ మాత్రం కొంతకాలం క్రితం జాతీయాభివృద్ధి మండలి ఉపసంఘం రూపొందించిన విభజనల మేరకు (జనాభా. ఇతర అంశాల ప్రాతిపదికపై జరుగుతుంది)

1969-70 వార్షిక ప్రణాళికకు కేంద్ర రంగం పెట్టుబడి రు. 2000 కోటు వుండేటట్టు చేయడానికి కేంద్రం హామీనిచ్చింది.

రైల్వే స్టేషన్‌పై బందిపోటు దొంగల ముఠా దాడి

టపాకీ గాయాల వల్ల ఇద్దరు రైల్వే ఉద్యోగుల మృతి: భాటిండా సమీపంలో దుర్ఘటన

జైటు, (భాటిండా) డిసెంబర్ 24— హిందూమల్‌కోట—భాటిండా సెక్షన్‌లో ఇక్కడకు తొంభై మైళ్ళ దూరంలో వున్న బక్యాన్‌వాలా రైల్వే స్టేషన్‌పై నిన్నరాత్రి ఆరుగురు సాయుధ బందిపోటు దొంగలు దాడిచేసి. స్టేషన్ మాస్టరు శ్రీ భాగ్ చందన్, వాచర్‌మన్ శ్రీ మదన్‌లాల్‌ను తుపాకులతో కాల్చివేశారు.

బందిపోటు దొంగలు రైల్వేలకు చెందిన నగదును, దోచుకొన్నారు. రైల్వే ఉద్యోగుల ఆ సిబ్బంది పూర్తిగా దోచుకున్నారు. రైల్వే టెలిఫోన్. టెలిగ్రాఫ్ తీగలను తెంపివేసి, కొన్ని రైల్వే రికార్డులకు కూడా బందిపోటు దొంగలు నిప్పుపెట్టి పలాయనం చిత్తగించారు.

డాక్టర్ డి. ఎస్. రెడ్డి ఆరోగ్య స్థితి

హైదరాబాద్, డిసెంబర్ 24— ఈ నెల 21 వ తేదీన సరోజినీదేవి కన్ను ఆసుపత్రిలో కన్నులకు శస్త్రచికిత్స చేయించుకొన్న ఉస్మానియా యూనివర్శిటీ వైస్-చాన్సలర్ డాక్టరు డి ఎస్. రెడ్డి త్వరితగతిని కోలుకొంటున్నారు. మరి నాలుగు రోజులలో ఆయన డిస్చార్జ్ కావచ్చు.

జైలులోని ఉపాధ్యాయులపై లాఠీచార్జి

అలహాబాద్ హైకోర్టులోని సలుగురు న్యాయవాదుల విమర్శ

అలహాబాద్, డిసెంబర్ 24 — నైనీ సెంట్రల్ జైల్‌లోని ఉపాధ్యాయులను, విద్యార్థులను పోలీసులు లీవ్రంగా కొట్టడాన్ని అలహాబాద్ హైకోర్టుకు చెందిన నలుగురు న్యాయవాదులు ఒక సంయుక్త ప్రకటన ద్వారా ఖండించారు.

"జైలులోపల వున్న వారికి ఆవిధంగా కొట్టడం మేము స్వాతంత్ర్యం రాకముందు కూడా చూడలేదు"అని లక్ష్మణ్ సింగ్ సందర్శించి వచ్చిన అనంతరం న్యాయవాదులుచెప్పారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించలేనిపక్షంలో గవర్నర్ శ్రీ గోపాల రెడ్డి రాజీనామా చేయాలని వారు కోరారు.

విజయవాడ-కరీంనగర్ ఎక్స్‌ప్రెస్ బస్సు

విజయవాడ, డిసెంబర్ 24— రేపటి నుంచి విజయవాడ—కరీంనగర్ ఎక్స్‌ప్రెస్ సర్వీసును ప్రారంభిస్తున్నట్టు డివిజనల్ కంట్రోలర్ నేడు తెలిపారు.

ఈ ఎక్స్‌ప్రెస్ మూడు జిల్లాల ముఖ్య పట్టణాలను—ఖమ్మం, వరంగల్, కరీంనగర్ - విజయవాడలో కలుపుతుంది.

"అందరానిది కాదు చందమామ"

కేప్‌కెనెడీ, డిసెంబర్ 24— అనాది మానవుని అనంత అన్వేషణారంభం నుంచి వ్యక్తా వ్యక్త ఊహా విహారానికి ఉవికిపిట్ట చంద్రుని ఆవలిగట్టు సాక్షాత్కరించనేనింది నేడు తన గుట్టు.

చందమామకు అతి చేరువలో 60 మైళ్ళ దూరంలో అవలోకించిన అమెరికన్ రోదసీ యాత్రికుడు లొవెల్‌కు కన్పించిన రమ్యమైన దృశ్యాలలో బ్రహ్మాండమైన బిలాలు, త్రికోణాకృతులలో ఎర్రని శ్రేణులు, కాంతిరేఖలను వెదజల్లే బిలాంతర్భాగాలు. కోటాను కోట్ల సంవత్సరాలుగా కాలం కడచిన జాడల చిహ్నంగావున్న అడుగుజాడల వంటి గుమ్మటాలు గలిగి ఇసుక రేణువుల మైదానాలు వున్నాయి.

చంద్రమండలంపై మానవుడు కాలూనే శుభసమయం ఇంకెంతో దూరంలో లేదు. అయితే "వల్లని జాబిల్లి"పై మానవుని మనుగడకు అనుకూలించే నైసర్గిక స్వరూపం లేనట్టుగా గోచరిస్తున్నది.

దిగడానికి వీలైన అయిదు స్థలాలు

రోదసీ యాత్రికులచే చంద్రునిలో గుర్తింపు

కేప్‌కెనెడీ, డిసెంబర్ 24— మూడవ ప్రదక్షిణలో అపోలో-8 రోదసీ నౌక చంద్రమండలం అవలి వైపున వున్నది. అక్కడ లొమ్మిది నిముషాలపాటు రాకెట్‌ను ప్రేల్చి నలయాకృతిలో కక్ష్యను ఏర్పాటు చేసుకొన్నారు.

భవిష్యత్తులో చంద్రమండలంపై దిగేందుకు అనువుగా వుండే అయిదు స్థలాలను రోదసీయాత్రికులు గుర్తించారు, వాటిలో ఒక దానికి కెప్టెన్ జేమ్స్ లొవెల్ తన సతీమణి యెరిలిన్ పేరుపెట్టారు.

రోదసీ ప్రయోగం దృష్ట్యా కొద్ది నెలలలోనే మానవుడు చంద్ర మండలంపై దిగ వచ్చుననే ఆశాభావాన్ని ప్రఖ్యాత బ్రిటిష్ శాస్త్రవేత్త జాన్ బెర్నాల్ వ్యక్తంకావించారు.

మానవేతిహాసంలో చరిత్రాత్మక ఘట్టంగా దానిని పరిగణించాలని,అయితే రోదసీ యాత్రికుల పొటోలు చంద్రుని విశేషాలను ఆవనంగా ఏమి తెలియజేయలేదని అన్నారు.

"మహాద్భుత చర్య"

శ్రీ సరాభాయ్ వ్యాఖ్య

అహమ్మదాబాద్, డిసెంబర్ 24—చంద్రమండలం కక్ష్యలో అపోలో-8 రోదసీ నౌక ప్రవేశించినట్టు వచ్చిన వార్తపై అణుశక్తి కమిషన్ చైర్మన్ శ్రీ విక్రమ సారాభాయ్ వ్యాఖ్యానిస్తూ "అది మహాద్భుత చర్య" అని అభివర్ణించారు.

అయితే శ్రీ సరాభాయ్ సరసనవున్న నోబెల్ బహుమతి గ్రహీత శ్రీ సి. వి. రామన్ మాత్రం ఎట్టి వ్యాఖ్య చేయడానికి నిరాకరించారు.

"ఘన విజయం"

డాక్టర్ ఎస్. భగవంతం వ్యాఖ్య

న్యూఢిల్లీ. డిసెంబర్ 24— అమెరికన్ రోదసీ యాత్రికులు చంద్రమండలం కక్ష్యలో ప్రవేశించినట్టు వచ్చిన వార్తపై కేంద్ర రక్షణ శాఖ శాస్త్రీయ సలహాదారు, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. భగవంతం వ్యాఖ్యానిస్తూ "ఘన విజయంగా" అభివర్ణించారు.

ఇండో-నేపాల్ అధికారుల చర్చలు ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24— గత 1966 నుంచి నేపాల్‌లో ఇండియా అందజేస్తున్న సహాయ కార్యక్రమాల ప్రగతిని సమీక్షించడానికి, 1970 లో ఆరంభమయ్యే అయిదేళ్ళ కాలానికి నేపాల్ అవసరాలను గురించి పరిశీలించడానికి ఇండియా, నేపాల్‌ల అధికారుల మధ్య నెడిక్కడ చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 27 వ తేదీతో ఈ చర్చలు ఎరినమై ప్రకటనలు.

నేపాలీస్ ప్రతినిధివర్గం నాయకుడు, నేపాల్ ప్రభుత్వం ఆర్థిక శాఖ కార్యదర్శి డాక్టర్ ధేవ్ బహదూర్ ధాపా నేడు ఉప ప్రధాని శ్రీ మదర్జా దేశాయిని కలుసుకొని, వచ్చే రెండు రోజుల చర్చలలో, తమ దేశ అవసరాల గురించి భారతీయ ప్రతినిధి వర్గానికి క్షుణంగా వివరించాలని తమ ప్రతినిధి వర్గం సంకల్పించినట్టు ఆయన చెప్పాడు.

రష్యాకు ఇండియా ఎగుమతుల అభివృద్ధి

వచ్చే ఏడాది రు. 160 కోట్ల మేరకు సామాగ్రి దిగుమతికి మాస్కో అంగీకారం

న్యూఢిల్లీ. డిసెంబర్ 24— ఉభయ దేశాల మధ్య 1969 సంవత్సరకాలానికి వాణిజ్యానికి సంబంధించి ఇటీవల మాస్కోలో సంతకాలు జరిగిన ఒడంబడిక ప్రకారం 1969 కాలంలో 160 కోట్ల విలువ చేసే పనులను సోవియెట్ యూనియన్‌కు ఇండియా ఎగుమతిచేస్తుంది. ప్రస్తుత సంవత్సరంలో రష్యాకు ఇండియా ఎగుమతులు రు. 130 కోట్లమేరకు మాత్రమే వున్నవి.

ఇండియానో వాణిజ్యం పెంపుదలకు సోవియెట్ ప్రభుత్వం మిక్కిలి ఆసక్తితో వున్నదని, భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ పి. సి. అలెగ్జాండర్ తెలిపారు.

మాస్కోకు గ్రోమికో పునరాగమనం

మాస్కో, డిసెంబర్ 25 — ప్రెసిడెంట్ నాసర్, తదితర అరబ్ రిపబ్లిక్ నాయకులతో చర్చలు ముగించుకొని సోవియెట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో నిన్న ఇక్కడకు తిరిగి వచ్చాడు.

సోవియెట్ అధికార వార్తాసంస్థ టాస్ ఆయన రాకను తప్ప ఇతర వివరాలను తెలియజేయలేదు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 — ఎటువంటి ఆక్రమణ విధానాలు జరిపిన అరోపణపై దక్షిణ రైల్వేలోని ఇద్దరు సీనియర్ అధికారులను ఇటీవల బదిలీ చేయలేదని రైల్వేల మంత్రి శ్రీ పరిమళ్ ఘోష్ సభ్యులు చేసిన అరోపణను త్రోసిపుచ్చారు.

"నియంత్రృత్వాధికారాల కైవసానికి యత్నం"

రాజ్యసభలో అత్యవసర సర్వీసుల నిర్వహణ బిల్లుపై చర్చ సమయంలో ప్రతిపక్షం విమర్శ

ప్రభుత్వ శాసనాన్ని "చరిత్ర క్షమించబోదని" సీనియర్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ అర్జున్‌అరోరా హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 24—

ప్రభుత్వోద్యోగులు సమ్మెచేయడం చట్ట విరుద్ధమని ప్రభుత్వం ప్రకటనచేయడం పట్ల. ప్రభుత్వాన్ని సీనియర్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ అర్జున అరోరా నేడు రాజ్యసభలో నిశితంగా విమర్శించారు.

అత్యవసర సర్వీసుల నిర్వహణ బిల్లుపై నేడు రాజ్యసభలో తిరిగి చర్చ ప్రారంభమైనప్పుడు శ్రీ అరోరా ప్రభుత్వాన్ని విమర్శించడం జరిగింది.

ఇట్టి శాసనం చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని "చరిత్ర క్షమించబోదని శ్రీ అరోరా హెచ్చరించారు, ఇప్పటికైనా "కొన్ని గుణపాఠాలు" నేర్చుకొనాలని ప్రభుత్వాన్ని అయన కోరారు. కేవలం చట్టాలద్వారా సమ్మెలను నిరోధించడాలు పనికి, సమ్మెలు అవసరం లేకుండా చేసే ఎరిస్థితులను సృష్టించడంద్వారా మాత్రమే సమ్మెల నిరోధం సాధ్యమన్న సత్యాన్ని ప్రభుత్వం ఇప్పటికైనా అవగాహన చేసుకొనాలని శ్రీ అరోరా హెచ్చరించారు.

సెప్టెంబర్ 19 సమ్మె సందర్భంగా, రాష్ట్రపతి జారీచేసిన అత్యవసర సర్వీసుల నిర్వహణ ఆర్డినెన్స్ స్థానే ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లుపై నేడు జరిగిన చర్చలో ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వ చర్యను తీవ్రంగా విమర్శించారు.

"న్యాయరహితమైన చట్టం", "అటవికమైన చట్టం'గా ఈ బిల్లును శ్రీ బంకా బిహారీ దాస్ (పి. ఎస్. పి.) అభివర్ణించారు. దేశంలో వాతావరణం తమకు ప్రతికూలం కావడం ప్రారంభమైనదన్న భయం కొద్దీ, "నియంతృత్వ అధికారాలను సంక్రమింప జేసుకొనడం కాంగ్రెసు పార్టీ ప్రారంభించినదని అయన అరోపించారు.

పనిచేసే హక్కు ప్రాథమికమైన హక్కు అని, అంతేకాని సమ్మెచేసే హక్కు కాదని బి. ఎస్. టి. యు. సి. నాయకుడు శ్రీ ఎస్. ఆర్. వాసవదా వాదించారు.

గుత్తపెట్టుబడిదారులను సంతృప్తిపరచే నిమిత్తం ప్రభుత్వం సమ్మెలను నిషేధించబోతున్నదని మార్క్సిస్టు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. పి. ఛటర్జీ విమర్శించారు.

సమ్మెలో పాల్గొన్న కేంద్ర ప్రభుత్వోద్యోగులపై "ప్రతీకార చర్య" లను విరమించాలని మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా హోం మంత్రి శ్రీ చవన్‌కు విజ్ఞప్తిచేశారు.

నేడు ఈ బిల్లుపై చర్చ అసంపూర్తిగా జరిగింది.

కొత్తగూడెంలో 'నవజ్యోతి' పక్షపత్రిక ఆవిష్కరణ

కొత్తగూడెం, డిసెంబరు 25— ఇటీవల ఇక్కడ "నవజ్యోతి" పక్షపత్రికను డిప్యూటీ కలెక్టరు శ్రీ ఎం. కె. ఆర్. వినాయకరావు ఆవిష్కరించారు.

సింగరేణి కాలరీ చీఫ్ పర్సనల్ ఆఫీసరు శ్రీ ఎస్. భాస్కరాచారి సభకు అధ్యక్షత వహించారు.

విశ్వహిందు పరిషత్తు అధ్యక్షులు శ్రీ కల్లూరు భోగేశ్వర సోమయాజులు ప్రసంగించారు.

ఖమ్మం జిల్లా మెనకబడిన తరగతుల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వేముల లక్ష్మీనారాయణ తొలుత స్వాగతం పలికారు.

"నవజ్యోతి" సంపాదకులు శ్రీఎం.ఎస్. ఎడ్విన్ వందనసమర్పణం చేశారు.

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీకై ఆందోళన

కార్యాచరణ సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 25— కోర్టు నిర్ణయింపకారం కొత్తగూడెం వద్ద ఎరువుల కర్మాగారం నెలకొల్పాలని కోరుతూ రాష్ట్రంలోని కొస్తా జిల్లాలలోగల పంచాయితి సమితులు, జిల్లా పరిషత్తులు, శాసనసభ, మండలి, పార్లమెంటు సభ్యులు ఆందోళన జరపాలని విన్న కొత్తగూడెంలో శ్రీ వి హెచ్. మాధవరావు అధ్యక్షతన సమావేశమైన కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ సంయుక్త కార్యాచరణ సంఘం తీర్మానించింది.

ప్రస్తుతం వున్న బొగ్గుగనులు ఇక 25 వీళ్ళపు మించి బొగ్గును సప్లయి చేయలేవన్న మిషచేత, కొత్తగూడెంవద్ద ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పినట్టయితే తాము బొగ్గు సప్లయి చేయగలమని హామీ ఇచ్చిన సింగరేణి గనుల మేనేజిమెంట్‌వారు. తమ హామీకి విరుద్ధంగా పారిశ్రామిక వ్యతిరేక విధానాలను పాల్పడినందువలన, కొత్తగూడెం వద్ద ఎరువుల ఫ్యాక్టరీ ఏర్పడడం లేదని కార్యాచరణ సంఘం విరుదలచేసిన తన ప్రకటనలో పేర్కొన్నది.

హంగరీ దేశంతో కలిసి అయిదు, ఏడు "ఇన్‌క్లయిన్స్" వద్ద గనులను లోతు చేయడానికి ఎనభై లక్షల ఖర్చుతో రెండు "వాన్‌హాఫ్ట్స్" నెలకొల్పిన ఈ సింగరేణి గనుల మేనేజ్‌మెంట్‌వారు, తమకు అనుభవం లేదు అంటూ గనులను లోతుచేయడానికి అశక్తతను ప్రకటించిందని అ ప్రకటన వివరించింది.

పూర్వపు మేనేజ్‌మెంటు తయారు చేసిన ప్లానుల ప్రకారం కొత్తగూడెంలోను పరిసర ప్రాంతాలలోను ఏమునుంచి ఎనిమిదికోట్ల టన్నుల బొగ్గు వెలికితీయ తీయవలసివున్నదని, ఇదంతా ఒకశతాబ్దం వరకు పరిపోతుందని, ఇంతేకాక ఇక్కడకు సమీపంలోని పెంగడపలో మూడుకోట్ల టన్నుల రిజర్వునిధులు వున్నాయని అ ప్రకటనవలన తెలుస్తున్నది.

కొత్తగూడెంలో ఎరువుల కర్మాగారాన్ని స్థాపించే విషయంలో అందరు అయోక్త కృషి చేయాలని అ ప్రకటనలో కార్యాచరణ సంఘం విజ్ఞప్తిచేసింది.

డాక్టర్ కరణ్‌సింగ్ సింహళం పర్యటన

మద్రాసు, డిసెంబరు 25— సింహళం ప్రభుత్వ ఆతిథిగా నాలుగురోజులు గడిపే నిమిత్తం కేంద్ర యాత్రాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ ఈ నెల 27 న కొలంబో వెడతాడు.

తిరిగి వస్తూ ఆయన 31 వ తేదీ శ్రీరంగంలోని రంగనాథస్వామి దేవాలయం సందర్శిస్తారట. అదేరోజు శ్రీరంగపట్టణం మున్సిపాలిటీ చేసే సన్మానం స్వీకరిస్తాడు. మధురైలోని 50 లక్షల ప్రైవేట్ రంగం హోటల్‌ను అయన ప్రారంభిస్తాడు.

ఫ్రెంచి జాతీయ విద్యార్థి సంఘంలో చీలికలు

మార్సెలెస్, డిసెంబరు 25— ఫ్రెంచి నేషనల్ విద్యార్థి సంఘం మహాసభనుంచి నిష్క్రమించిన అతివాదులు నిన్న ఒక ప్రకటనలో తాము విద్యార్థి పోరాటాన్ని ఉధృతం చేయగలమని పేర్కొన్నారు.

ఫ్రెంచియూనివర్శిటీలలోను, హైస్కూల్స్‌లలోను తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి కృషి చేయగలమని, ఇందుకు అంగీకరించే అతివాదుల మహాసభను వచ్చే వారంలో జరపగలమని వారు ప్రకటించారు.

(1 వ పేజీ తరువాయి)

కాలేజీకి లాబొరేటరీ, ఇతర సాంకేతిక పరికరాలు కూడా వున్నవని, అయితే అనుమతి నెలకొల్పిన తరువాత మాత్రమే కాలేజీకి రికగ్నిషన్ మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వం నియమించిన ఉపసంఘం సిఫారసు చేసిందని అన్నారు. హోమ్యోపతి మూడు, నాలుగవ సంవత్సర కోర్సులకు మాత్రమే అనుమతి అవసరం కాలేదని, అయితే ఉపసంఘం అట్టి సిఫారసు చేయడం వింతగా వున్నదని అయన పేర్కొన్నారు.

అందువల్ల సమస్యను పరిశీలించి, కాలేజీకి రికగ్నిషన్‌ను మంజూరుచేయడానికి చర్యలు గైకొనవలసిందిగా మంత్రికి అయన విజ్ఞప్తి చేశారు.

సార్మక సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణారావు మాట్లాడుతూ, విదేశీయులను కూడా ఆకర్షించిన తమ కాలేజీ సాధించిన ప్రగతిని వివరించారు.

పేదలకు విస్తృతంగా సేవలుచేసిన డాక్టర్ జయసూర్య స్మారక చిహ్నంగా, కాలేజీ స్థాపించిన స్మారక సంఘంవారి కృషిని పార్లమెంటు సభ్యులు శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్ ప్రశంసించారు.

మంత్రికి స్వాగతం చెబుతూ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. కె. పాటక్, విద్యార్థి సంఘం ప్రెసిడెంట్ శ్రీ ఎ. జగ్గంరాజు కూడా ప్రసంగించారు.

విద్యార్థి సంఘం కార్యదర్శి జగత్ సండీ వందన సమర్పణ చేశారు. తరువాత విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహింపబడినాయి.

"సంకుచితతత్వం జాతి శ్రేయస్సుకు హానికరం"

బొంబాయి సభలో శ్రీ నిజలింగప్ప హెచ్చరిక

బొంబాయి డిసెంబర్ 25— సంకుచిత దావాలను విడనాడి దేశ సమైక్యతను ఎరిరక్షించడానికి కృషి చేయవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జాతీయ సమైక్యత పెంపొందించే నిమిత్తం ప్రజా సంబంధాల సంస్థ నేడిక్కడ ఏర్పాటుచేసిన బహిరంగసభలో శ్రీ నిజలింగప్ప ప్రసంగిస్తూ, త్వరితగతిని మార్పుచెందుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా ప్రజలు కూడా విశాల ధృక్పథాన్ని అలవరచుకొనాలని ఉద్బోధించారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రాంతీయ, భాషా తత్వాలు ప్రబలినాయని, సమైక్యతా శక్తులను ఎదిట్టం చేయడం ద్వారా మాత్రమే అట్టి విచ్ఛిన్నకర శక్తులను అరికట్టవచ్చునని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

జైసాల్మీర్, బార్మర్, బికనీర్ ఎడారి జిల్లాలలో గొట్టపు బావులను త్రవ్వే విషయంలో ప్రయివేటు పారిశ్రామికులకు అకర్షించే పథకం ఒక దానిని రాజస్థాన్ ప్రభుత్వం రూపొందించిందని జైపూర్ వార్త.

ఉపరాష్ట్రపతికి మద్రాసులో ఘనస్వాగతం

నేడే తిరుపతి రాక

మద్రాసు, డిసెంబర్ 25— ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేటి మధ్యాహ్నం ఢిల్లీ నుంచి భారత వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానంలో ఇక్కడకు వచ్చారు.

మీనంబాకం విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి మద్రాసు గవర్నరు శ్రీ ఎస్.సింగ్ స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి ప్రతినిధులు శ్రీ కె. వి. మధి అళగన్, శ్రీ ఎ. గోవిందస్వామి, శ్రీ ఎమ్. మాధవన్, శ్రీమతి సత్యవాణిముత్తు, అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. సుబ్రహ్మణ్యం ప్రభృతులు కూడా విమానాశ్రయంవద్ద ఉపరాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

ఉపరాష్ట్రపతి రేపు తిరుపతి వెడతారు.

గృహాభిముఖులైన అపోలో-8 రోదసీ యాత్రికులు

అలిండియా రేడియోచే ప్రత్యేక వార్తా ప్రసారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 25— అపోలో-8 రోదసీనౌక సిబ్బంది నేడు తమ రాకెట్ ఇంజన్‌ను విజయవంతంగా ప్రయోగించి చంద్రుని గురుత్వాకర్షణ శక్తినుంచి విముక్తులై, గృహాభిముఖులైనట్లు వార్తను అలిండియా రేడియో నేడు తన హిందూస్థాన్ కార్యక్రమాలను మధ్యలో నిలిపివేసి, ప్రసారం చేసింది.

ఇంగ్లీషు, తరువాత హిందీలో ఈ వార్తను ప్రసారం చేయడానికి మొత్తం నిమిషకాలం పట్టింది.

సురక్షితంగా అపోలో తిరుగు ప్రయాణం

(1 వ పేజీ తరువాయి)

అది మూడు నిమిషాలు, 23 సెకండ్ల సేపు పనిచేసిన విషయం యథార్థమని రోదసీ అధికారులు వెల్లడించారు.

ఇంజన్ తక్కువ సేపు పని చేసి వున్నట్లయితే, అపోలో నౌక "అస్థిరమైన కక్ష్య"లో ప్రవేశించి, అక్కడనే చిక్కుకుని వుండేదని వారు చెబుతున్నారు.

సాంకేతిక సహచారాన్ని వంపడంలో మొట్టమొదటిగ

తెలంగాణా హక్కుల అమలు

సక్రమంగా జరపాలని కోరుతూ జనసంఘ్ వరంగల్ జిల్లా శాఖ మెమొరాండం

వరంగల్, డిసెంబరు 25— వరంగలు జిల్లా జనసంఘ్ శాఖ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని కలుసుకుని, తెలంగాణా హక్కులను హృదయపూర్తిగా అమలు జరపాలని కోరారు.

పాదర్ పెర్రేకు రాష్ట్రంలో అనుమతి ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు లొంగరాదని కూడా వారు ముఖ్యమంత్రిని కోరారు.

ఈ ప్రతిని వర్గానికి జిల్లా జనసంఘ్ ఉపాధ్యక్షులు శ్రీ లక్ష్మీనారాయణ్ నాయి కత్వం వహించారు.

విడవలూరులో విద్యార్థి కాంగ్రెసుకు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, డిసెంబరు 25— విడవలూరులో 20వ తేదీన కాలేజీ విద్యార్థి కాంగ్రెసుకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మేనకూరు గోపాలరెడ్డి ప్రారంభోత్సవంచేశారు.

శాసనసభ్యులు శ్రీ వేమారెడ్డి వెంకటరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. శాసనసభ్యులు శ్రీ పేళ్ళకూరు రామచంద్రారెడ్డి జిల్లాలో ముఖ్యంగా బుచ్చిరెడ్డిపాలెం, విడవలూరు, అల్లూరులో విద్యాసంస్థలకు, కాలేజీలకు, హాస్టల్స్ నిర్మాణానికి చాలమంది దాతలు ఉన్నారన్నారు.

విద్యార్థి నాయకులు శ్రీ కె. హనుమారాయణరెడ్డి, శ్రీ శివకుమార్ రెడ్డి, శ్రీ రమణారెడ్డి కాలేజీలలో విద్యార్థులకు లేబరేటరీ, హాస్టల్స్, ఫర్నిచరు సౌకర్యాలు లేవని, చదువుకోవడానికి పూరి వసతులు లేవని, శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెసు నాయకులు కూడా పూర్తి సహకారం ఇవ్వవలెనని కోరారు.

రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్య విద్యార్థి కాంగ్రెసు సిద్ధాంతాలను వివరించారు. జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ కొరాబత్తిన చిన్నయ్య విద్యార్థులు ముఖ్యంగా గ్రామాలలో, హరిజనవాడలలో, చిన్నచిన్న గ్రామాలలో గ్రామం అభివృద్ధి కార్యక్రమాలకు పాటుపడవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల కాంగ్రెసు మహాసభలకు వచ్చిన జిల్లాకాంగ్రెసు నాయకులు శ్రీ రామచంద్రారెడ్డి తమ స్వగృహంలో విందు చేశారు.

శ్రీకాకుళం శ్రీ సూర్యా ఆర్టు అకాడమీ వారు శ్రీ శ్యామలరావు రచించిన నృత్యనాటికను ప్రదర్శించారు.

రాజమండ్రి రైలు స్టేషన్ సలహా సంఘం సమావేశం

రాజమండ్రి, డిసెంబరు 25— స్థానిక రైలుస్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ మొన్న రైల్వే ఇన్ సిట్యూట్‌లో సమావేశమైనపుడు దానికి అధ్యక్షత వహించిన విజయవాడ డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ ఎస్. ఎ. వి. శాస్త్రి, పూర్వంకంటె వేగాన్ని ఇప్పుడు చాలా త్వరగా కేటాయించడం, కదలడం జరుగుతున్నదని చెప్పారు.

సమావేశానికి హాజరయిన వారిలో శ్రీయుతులు ఎ. వి. నాగేశ్వరరావు, ఎం. హనుమంతరావు, జి. ఎస్ ఆర్. ఆంజనేయులు, జి రాజన్న, జి ఎస్. పతిరావు, ఎ. రామారావు, శ్రీ కాకోళు సత్యానందం ప్రభృతులు వున్నారు.

ఒంగోలు కుటుంబ నియంత్రణ శిబిరంలో సభ

ఒంగోలు, డిసెంబరు 25— కుటుంబ నియంత్రణ కార్యక్రమం ప్రజోద్యమంగా మారితే, ప్రజలు తగు చేయూత, సహకారాలను ఇవ్వడం సాధ్యమని ఇక్కడ జరుగుతున్న కుటుంబ నియంత్రణ కేంద్రశిబిరంలో గుంటూరు జిలా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి శ్రీ పటేల్ అభిభాషించారు.

శ్రీ రాఘవేంద్రరావు వక్తలకు స్వాగతం పలికారు. శాసనసభ్యులు శ్రీ చింతా రామచంద్రారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టరు భూషణరావు కుటుంబ నియంత్రణ అవశ్యకత గురించి మాట్లాడారు.

ఒంగోలులో ఇంజినీరు శ్రీ నరసింహస్వామి మృతి

విజయపురి డిసెంబరు 25— నాగార్జున సాగరు కాల్వల సూపరింటెండింగ్ ఇంజినీరు శ్రీ బి. వి. నరసింహస్వామి 11 వ తేదీ రాత్రి ఒంగోలులో హఠాత్తుగా మరణించారు.

మరునాడు ఇక్కడ అధికారులు, ఉద్యోగులు సంతాప సభను ఏర్పాటు చేశారు.

డిప్యూటీ చీఫ్ ఇంజినీర్లు శ్రీ బి హెచ్. ఎస్. రాజు, శ్రీ బజాక్ అహమ్మద్ శ్రీ నరసింహస్వామి గుణగణాలను ప్రస్తుతించారు.

శ్రీ నరసింహస్వామి వయస్సు 47 సంవత్సరాలు.

ఆయన గోదావరి నదిమీద నిర్మించవలె వనుకొన్న రామపాదసాగరు ప్రాజెక్టు సర్వేలోను, తుంగభద్ర డామ్, నాగార్జున సాగర్ డామ్ నిర్మాణాలలోను పని చేసి, నాగార్జునసాగరు కుడికాల్వ ఒంగోలు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీరుగా పనిచేశారు.

వెనుకబడిన తరగతుల వారి సమస్యలు

ప్రభుత్వం, ప్రదేశ్ కాంగ్రెసు శ్రద్ధతో గమనిస్తున్నాయని కడపలో శ్రీ కాకాని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, డిసెంబరు 25 — రాష్ట్రంలోని హరిజనులు, గిరిజనులు, తదితర వెనుకబడిన తరగతుల ప్రజల సాధకబాధకాలను ప్రభుత్వం, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అత్యంత శ్రద్ధతో గమనిస్తున్నాయని, వారందరికి తగు సౌకర్యాలు ఒనగూరగలవని రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం ఇటీవల ఇక్కడ జరిగిన జిల్లా కాంగ్రెసు కార్యకర్తలు, శాసనసభ్యుల సమావేశంలో హామీఇచ్చారు.

పార్టీ కార్యకర్తలు ప్రజలతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకొని వారి సమస్యలను పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించే విధి తం ప్రదేశ్ కాంగ్రెసుకు తెలియజేయాలని, దేశంలోని క్లిష్ట పరిస్థితుల దృష్ట్యా యువజనులంతా కాంగ్రెసుకు చేయూత నివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తొలుత జిలా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎం. దిద్దారెడ్డి స్వాగతం పలికారు. కమిటీ కార్యదర్శి శ్రీ ఎం. చంద్రశేఖరరెడ్డి చివరిలో వందన సమర్పణం చేశారు.

శ్రీ కాకాని వెంట ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సి. బాలిరెడ్డి వున్నారు.

నంద్యాలలో సైకిల్ డీలర్ల ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, డిసెంబరు 25 — ఇటీవల సైకిల్ డీలర్లమీద కొన్నిచోట్ల స్పెషల్ ఇంటెలిజెంట్ యూనిట్‌వారు దాడులు జరిపిన దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ సైకిల్ డీలర్ల అసోసియేషన్ ఆదేశానుసారం స్థానిక సైకిల్ డీలర్లు సైకిల్‌టాక్సీ డీలర్లు, సైకిల్ షాపుల యజమానులు, కూలీలు అందరు తమ దుకాణాలను మూసివేసి రెండు రోజులు నిరసన ప్రదర్శించారు. పట్టణ [illegible] వారు శాంతియుతంగా ఊరేగింపు జరిపారు.

మండపేట

తాపేశ్వరం, డిసెంబరు 25— తూర్పు గోదావరి జిలా మండపేట సైకిల్ డీలర్సు అసోసియేషన్‌వారు మొన్న శ్రీ హుస్సేన్ డాన్ అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిపి, రాష్ట్ర విహార పోలీసుశాఖవారి చర్యలకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ సైకిల్ డీలర్సు అసోసియేషన్‌వారి పిలుపు ననుసరించి రెండు రోజులపాటు పటణంలోని షాపులన్నిటిని మూసివేయడానికి నిర్ణయించారు. శ్రీ ఎం. రామారావు వందనసమర్పణతో సభ ముగిసినది.

మండపేట, రామచంద్రపురం, తాపేశ్వరం తదితర సైకిలు డీలర్సు సైకిలు షాపులను మూసివేశారు.

కొత్తపేట తాలూకా

అంబాజీపేట, డిసెంబరు 25—

కొత్తపేట తాలూకా ఉబలంక, రావులపాలెం, కొత్తపేటలోగల సైకిల్ డీలర్లంతా ప్రదేశ్ సైకిల్ డీలర్సు, అసోసియేషన్ వారి ఆదేశం ప్రకారం రెండు రోజులపాటు దుకాణాలను మూసివేసి, సంపూర్ణహర్తాళ్ జరిపారు.

ఈ సందర్భంగా ఉబలంకలో తాలూకా సైకిల్ డీలర్ల సంఘం ప్రెసిడెంటు శ్రీ చింతా వెంకట్రాయుడు అధ్యక్షతన సమావేశం జరిగినది.

రాష్ట్ర సైకిల్ డీలర్సు అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ మర్రాపి రామారావు, జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ వి. సుబ్బరాజు కార్యదర్శి శ్రీ కస్తూరి రామచంద్రరావు సమావేశంలో ప్రసంగించారు.

కడప సెషన్స్ కోర్టులో బలపనూరు హత్యకేసు కొట్టివేత

కడప, డిసెంబరు 25 — పులివెందుల తాలూకా బలపనూరుకు చెందిన కాకర్ల కొండారెడ్డిని హత్యచేశారన్న 26 మందిపై గల అభియోగాలను కడప సెషన్స్ జడ్జి కొట్టివేశారు.

హతుని పార్టీకి, నిందితుల పార్టీకి మధ్య కొన్ని అభిప్రాయభేదాలు, తగాదాలు పీళ్ళ బావి నుంచి నీటిని నేద్యానికి ఉపయోగించుకోనడంలో ఏర్పడినవట. ఆయివాదాలు ఆధారంగా హత్య జరిగిందని ప్రాసిక్యూషన్ వాదం.

నిందితులపై అభియోగాలు పూర్తిగా సమర్థనీయమైన సాక్ష్యాధారాలతో కూడినవి కావని నమ్ముతూ సెషన్స్ న్యాయమూర్తి కేసును కొట్టివేశారు.

రాజమండ్రి వాణిజ్య మండలి సమావేశం

రాజమండ్రి, డిసెంబరు 25— స్థానిక వాణిజ్య మండలి పాలకవర్గంవారు ఇటీవల ప్రెసిడెంటు శ్రీ కొవ్వూరి నాగిరెడ్డి అధ్యక్షతన సమావేశమై రాజమండ్రిలో సూపరు బజారుకు పశ్చిమదిశలచిన భవనాన్ని గోదావరి రైల్వేస్టేషనుకు సమీపాన వున్న పురపాలకసంఘం స్థలం కందకంలోనే నిర్మించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

శ్రీ కె. లింగరాజు వెంటనే సూపరు బజారు భవన నిర్మాణావశ్యకతను వివరించారు.



నెల్లూరు జిల్లా విద్యార్థి కాంగ్రెసు మహాసభలో ఉపన్యసిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మేనకూరు గోపాలరెడ్డి, విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావులను చిత్రంలో చూడవచ్చు

విద్యార్థులమధ్య చిక్కుపడిన దొంగ

మార్కాపురంలో సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, డిసెంబరు 25— మొన్న ఇక్కడి ప్రముఖ వ్యాపారబజారులో వున్న మేడా సుబ్బరాయుడు జౌళి అంగడిలోకి మారుతాళాలతో దొంగ ప్రవేశించాడు, అతని అలికిడిని పొరుగింటి ఇల్లాలు పసిగట్టి, చిన్నగా సమీప మేడమీద చదువుకొంటున్న కాలేజీ విద్యార్థులకు తెలిసినది.

వెంటనే విద్యార్థులు మేడదిగివచ్చి నరయి కావలా మాటు వేశారు.

కొట్టులోవున్న నేరస్థుడు ఖరీదైన బట్టలను తీసుకొనబోయేముందు తీసి గట్టపేసికొని కట్టుకొని బయటకు వచ్చీరాగానే వారు గుమ్మంలోనే అతనిని పట్టుకొని పోలీసులకు అప్పచెప్పారు.

నేరస్తుని దగ్గర అనేక తాళంచెవులు, రంపం, నీళ్ళు ఉన్నట్టు, టెర్లిన్, జెరికాటన్ మొదలయి విలువైన వస్త్రాలనే అతను తీసినట్టు నేరస్థుడు కూడా విలువయిన పాంటు మొదలయినవి వేసుకొని చూపుదలకు దొంగ అని సంశయించడానికే వీలు లేని స్థితిలో వున్నట్టు తెలిసినది.

పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

గత ఇరవై రోజులుగ పట్టణంలో తరచు దొంగతనాలు జరుగుతున్నాయి.

సామాను పోగొట్టుకొన్న వారు కంప్లైంటు ఇచ్చినా, పలితంలేక తిరగడానికి వేసారి మానుకున్నారని తెలుస్తున్నది.

భీమవరంలో ప్రయివేటు ఆసుపత్రికి ప్రారంభోత్సవం

భీమవరం, డిసెంబరు 25— ఇటీవల ఇక్కడ కొత్తగా నిర్మించిన శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్‌కు పార్లమెంటు సభ్యులు కర్నల్ డి. ఎస్. రాజు ప్రారంభోత్సవం కావించారు.

సభకు విజయవాడ "సిరిస్" కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షత వహించారు.

ఆసుపత్రి నిర్వహణాధికారి డాక్టరు సాగి లక్ష్మీకాంతమ్మ సోదరుడు స్వాగతం పలికారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ దిట్ట బలరామరాజు శ్రీయుతులుమేమూరి వెంకట్రామయ్య, టి. జగన్నాథరావు, అయ్యగారి పట్టాభిరామయ్య, డాక్టరు జీవరత్నం, నండూరి గున్నేశ్వరరావు, పి. వి. నరసింహరాజు, భద్రిరాజు, డాక్టరు రామకృష్ణంరాజు, శ్రీమతి మోదర్ల సుబ్బలక్ష్మి ప్రభృతులు డాక్టరు లక్ష్మీకాంతమ్మ గుణగణాలను ప్రశంసించి ఆశీర్వదించారు.

డాక్టరు రామకృష్ణంరాజు శస్త్రచికిత్స విభాగానికి ప్రారంభోత్సవం కావించారు. శ్రీ సాగి రామరాజు వందన సమర్పణం కావించారు.

తుని మునిసిపల్ కౌన్సిల్ ఆల్డర్మన్ ఎన్నిక

తుని, డిసెంబరు 25— మొన్న స్థానిక మునిసిపల్ కౌన్సిల్ ఆల్డర్మన్‌గా శ్రీ తల్లకొండ సన్యాసిరావు ఎన్నికయారు. ఆయనకు మొత్తం 21 ఓట్లలో 17 ఓట్లు వచ్చాయి. నలుగురు పాల్గొనలేదు.

పోటీచేసిన శ్రీ పాండ్రంగి ప్రసాదరావుకు ఒక్క ఓటుకూడా రాలేదు.

ఎన్నిక ఎలెక్షన్ ఆఫీసరు, మునిసిపల్ కార్యదర్శి శ్రీ ఎస్ వి. అప్పారావు అధ్యక్షతన జరిగినది.

ఆల్డర్మన్ శ్రీ దవరం అప్పారావు ఆకస్మిక మరణం వలన ఈ ఖాళీ ఏర్పడినది.

రాజమండ్రిలో శ్రీ పోడూరి రామారావు కాలధర్మం

రాజమండ్రి, డిసెంబరు 25— సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు శ్రీ పోడూరి సీతారామారావు (67) 20 వ తేదీ ఉదయం ఇక్కడ తమ స్వగృహంలో కాలధర్మం చెందారు.

ఆయనకు భార్య, నలుగురు కుమార్తెలు వున్నారు.

శ్రీ సీతారామారావు ఆయుర్వేదాభివృద్ధికి పేర్కొనదగిన సేవ చేశారు. పిల్లల లివర్ జబ్బును కుదిర్చేవారు. వాడి పరీక్షలో ప్రసిద్ధులని పేరుపొందారు. అనేక ఆయుర్వేద మహాసభలను నిర్వహించారు.

ఆకాశవాణి

శుక్రవారం డిసెంబర్ 27

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.10 భక్తి రంజని, 6.40 అంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీమార్గము, 7.40 వేణువు, 8.15 అంగ్లంలో వార్తలు, 8.30 హైదరాబాద్ వలె, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 తరుణీమండలి, 1.30 అంగ్లంలోవార్తలు, 1.40 విరామసంగీతం, 1.50 తెలుగులో వార్తలు, 2.01 పసిడి పంటలు, సా॥ 5.30 కె. కన్నన్ వీణ వు., 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 అంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 లలితసంగీతం, 6.30 చిత్రతరంగిణి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పంటసీమలు, 7.45 యువసాహితి, 8.15 గానసుధ, 8.30 నవతరంగిణి, 9.00 అంగ్లంలోవార్తలు, 9.15 చిత్రతరంగిణి, 9.30 సంగీతోత్సవం (మద్రాస్ సూచి రిలే), 10.30 అంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 భక్తి రంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీమార్గం, 7.40 స్వరవల్లరి, 7.45 స్తుతిమాల, 7.55 సూక్తిముక్తావళి, 8.15 అంగ్లంలోవార్తలు, 8.30 విలయవిద్వాంసులు 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 తరుణీమండలి, 1.30 అంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 అంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతోత్సవం, 8.30 లలిత సంగీతం, 9.00 అంగ్లంలోవార్తలు, 9.15 చిత్రసీమ, 9.30 సంగీతోత్సవం, 11.30 అంగ్లంలో వార్తలు, 11.35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

288 మీ (1060 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 అంగ్లంలో వార్తలు, 6.45 సుగంసంగీత్, 7.00 అంతోని: వయొలిన్. మ॥ 2.00 పేక్ దావూద్: తబ్లా, 2.10 ఉర్దూలో వార్తలు, 2.20 సుగం సంగీత్, 2.30 వయొలిన్, రా॥ 8.30 సుగం సంగీత్, 9.00 చిత్ర పిట్సే, 9.15 ఉర్దూలో వార్తలు, 9.30 ఉర్దూలో వార్తలు, 10.30 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.40 అంగ్లంలో వార్తలు, 6.45 కె. ఎ. స్వామినాథన్: నాదస్వరం, 7.30 గాంధీఅంజలి, 7.55 విరామసంగీతం, 8.00 రాగం, తానం, పల్లవి, 8.45 చిత్రగానం, 9.45 వాద్యసంగీతం, 10.30 మధురగీతం, 10.55 అంగ్లంలో వార్తలు, మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.30 చిత్రగానం, 1.40 వాద్యగోష్ఠి, సా॥ 5.30 సంగీత పాఠం, 6.00 విరామ సంగీతం, 6.15 సంగీతోత్సవం, 7.30 వ్యవసాయదారులకు, 8.00 దర్బ, 8.15 రూపకం, 9.00 అంగ్లంలో వార్తలు, 11.30 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.55 వందేమాతరం, మంగళధ్వని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 అంజలి గీతం, 8.15 అంగ్లంలోవార్తలు, మ॥ 1.30 అంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 అంగ్లంలో వార్తలు, 6.30 వాన్నకోసం — నాటిక, 7.00 తెలుగులోవార్తలు, 7.15 సంగీతోత్సవం, 8.30 చిత్రగానం 9.00 అంగ్లములో వార్తలు, 9.15 ఢిల్లీ నుంచి రిలే, 10.30 అంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

పైలాన్ కాలనీ ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన

విజయపురి, డిసెంబరు 25— నాగార్జున సాగర్ పైలాన్ కాలనీలో ఇటీవల కొత్తగా నిర్మించిన దేవాలయంలో "హనుమ, లక్ష్మణ, సీతారామ"విగ్రహ ప్రతిష్ఠాపన శ్రీ విద్యాశంకర భారతీస్వామి జరిపారు.

ఉత్సవంలో రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు పాల్గొన్నారు.

జగద్గురు కంచి కామకోటి పీఠాధిపతి తమ సందేశాన్ని దూతలద్వారా పంపారు.

శ్రీ విద్యా ప్రకాశానందగిరిస్వామి, శ్రీ ఆనంద చక్రనాథశాస్త్రి మాట్లాడిన పిదప రాష్ట్ర దేవాదాయ కమిషనరు శ్రీ కె. వాసుదేవరావు ఆలయాలను నిర్మించడమే ముఖ్యంకాదని వాటిని జాగ్రత్తగా పోషించవలెనని అన్నారు.

నాగార్జున ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ మారు గోపాలరావు మాట్లాడుతూ ఈ ఆలయ నిర్మాణానికి 70 వేల ఖర్చు అయ్యాయని దీనిని విజయపురి ప్రజలు చందారూపేణ వసూలుచేశారని చెప్పారు.

ఎగ్జిక్యుటివ్ ఇంజనీరు శ్రీ డి. వి. నరసింహారాజు వందన సమర్పణం చేశారు.

జగిత్యాల కళాశాలలో సాహితీ, నాటక సంస్థలు

జగిత్యాల, డిసెంబరు 25— ఇటీవల కరీంనగరంజిల్లా జగిత్యాల కళాశాలలో డాక్టరు సి. నారాయణరెడ్డి సాహితీ సమితి, నాటక సమితులకు ప్రారంభోత్సవం కావించారు. శ్రీ ఎం. రామగోపాలరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. కళాశాలాధ్యక్షులు శ్రీ వి. కొండలరావు అతిథులకు స్వాగతం పలికారు. విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. గంగారెడ్డి శ్రీ నారాయణరెడ్డికి స్వాగతం పలికారు.

కళాశాల విద్యార్థులు రెండు నాటికలను ప్రదర్శించారు. సాహితీ సమితి కార్యదర్శి శ్రీ కొమ్మిరెడ్డి రాములు, నాటక సమితి కార్యదర్శి శ్రీ ఎ. రాజనర్సు కృతజ్ఞతాభివందనలతో సమావేశం జయప్రదంగా ముగిసినది.

జగిత్యాల సమితిలో 3,780 బావులు

త్రవ్వినట్టు ప్రెసిడెంటు వివరణ

జగిత్యాల, డిసెంబరు 25— జగిత్యాల పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ వి. బి. రాజు రాక సందర్భంగా జరిగినది.

సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. రాజేశ్వరరావు అధ్యక్షోపన్యాసం చేస్తూ ఇంతవరకు 3,780 నీటి బావులను సబ్సిడీ, స్వచ్ఛంద సహాయ కార్యక్రమం కింద త్రవ్వారని, వీటివల్ల అదనంగా 7,560 ఎకరాలు సాగుబడి కాగలదని, రు. 91,947లు వ్యయంతో ఇప్పటివరకు 44 చెరువులపునర్నిర్మించగలిగారని, 55 పాఠశాల భవనాల నిర్మాణం జరిగిందని, దొర్నపల్లి, పెద్దపల్లి, దొంతపూరు మొదలైన గ్రామాలను కలుపుతూ రోడ్డు వేశారని పది గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం కలిగించారని తెలియజేశారు.

రెవిన్యూ మంత్రి తమ ప్రసంగంలో సమితి అధ్యక్షులు, సిబ్బంది చేసిన కృషిని ప్రశంసిస్తూ, అనావృష్టి పరిస్థితిపట్ల ప్రజలు నిరాశ చెందరాదని, ధైర్యంతో ఈ సవాలును ఎదుర్కోవాలని ఉద్బోధించారు.

నీటిని పొదుపుగా వాడాలని, అధిక రాబడినిచ్చే విత్తనాలను వాడాలని, 1971—72 సంవత్సరంలోగా పోషకంపాడు ప్రాజెక్టును పూర్తి చేసే నిమిత్తం స్థానిక కృషి అవసరమని ఆయన సూచించారు.

శాసనసభ్యులు శ్రీ లక్ష్మీ నరసింహారావు, సమితి ఉపాధ్యక్షులు శ్రీ మల్లారెడ్డి, జిల్లా పరిషత్తు చెయిర్మన్ శ్రీ డి. హనుమంతరావు, శ్రీ జె. చొక్కారావు ప్రభృతులు సభలో ప్రసంగించారు.

విజయనగరం జిల్లా ఏర్పాటుకు ఆందోళన

శ్రీ ఎం. వి. ఎస్. ఆచార్య వివరణ

విజయనగరం, డిసెంబరు 25 — విజయనగరం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటుకు లోబడి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి హామీ ఇచ్చారని, అయితే ఏవోకొన్ని వ్యక్తిగత కారణాలచేత ఈ విషయంపై నిర్లక్ష్యతచూపిస్తూఉంగోలు జిల్లా రూపొందిందని ప్రకటించారని, బవవ సమీకృత ఉక్కు ఫ్యాక్టరీ సందర్భంగా కొంతకాలం క్రితం జరిగిన ఆందోళనవంటిదే విజయనగరం జిల్లా ఏర్పడకపోతే సంభవించడానికి ఆస్కారం కలదని సీనియర్ కాంగ్రెసువాది, పట్టణ స్వోదయ మండలి అధ్యక్షులు, అఖిలభారత పౌరుల సంఘం సంయుక్త కార్యదర్శి అయిన శ్రీ ఎం, వి, ఎస్, ఆచారి తెలియజేశారు.

గౌరవనీయులైన మంత్రి పరిస్థితి సంతటిని సమగ్రంగా పరిశీలించి ఈ కొత్తజిల్లా స్థాపనకై కృషి చేయగలరని, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాల యందలి శాసనసభ్యులంతా శ్రద్ధతో తగు చర్య తీసుకొని సఫలితానికై ప్రయత్నింప గలరని కూడా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో మహారుద్రయాగం

హైదరాబాద్, డిసెంబరు 25— అనావృష్టి బాధాపరిహారార్థం కర్తవ్యంగా జగత్కల్యాణార్థం "శ్రీ సీతారామాంజనేయ భక్తబృందం, సరస్వతీ నగర్, కొత్తపల్లిగుంట, హైదరాబాద్—13" వారి ఆధ్వర్యాన హోమ సంయుక్త శ్రీ మహారుద్ర యాగ మహోత్సవం గతనెల 29 నుంచి వచ్చే ఫిబ్రవరి 19 వ తేదీ వరకు మొత్తం 33 రోజుల పాటు జరుగుతున్నదని సంయుక్త కార్యదర్శి శ్రీ పి. నరసింహారావు తెలియజేశారు.

ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

డాక్టరు అంబేద్కరు సంస్మరణ సంచిక

శ్రీకాకుళంలో ఆవిష్కరణ

శ్రీకాకుళం, డిసెంబరు 25— నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టరు బి. ఆర్. అంబేద్కరు వర్ధంతి సభ ఇక్కడ అరసవిల్లి మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో మొన్న జరిగినది. అడిషనల్ సబ్—జడ్జి శ్రీ ఎస్. గోవిందరావు జోషి అధ్యక్షత వహించారు.

శ్రీ నిమ్మ దుర్గయ్య డాక్టరు అంబేద్కరు ఫొటోను ఆవిష్కరించారు.

శ్రీ డి. ఆర్. కుసుమ సంకలనం చేసిన అంబేద్కరు సంస్మరణ సంచికను కమిటీ అధ్యక్షులు శ్రీ కె. ఎస్, వి. ప్రసాదరావు ఆవిష్కరించారు.

కాలేజీ ప్రిన్సిపాల్ మేజర్ మహ్మద్ నడిముల్లా, శ్రీయుతులు దశరథరామయ్య, కొమరశంకర నారాయణ, ఎస్. రామారావు, నింగయ్య, పి. ప్రసాదరావు, కె. దేవదానం డాక్టరు అంబేద్కరు జీవితానికి, పీడిత వర్గాలకు చేసిన అమూల్యమైన సేవల గురించి ఉపన్యసించారు.

పెద్దాపురం తరగతుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ డి. ఆర్. కుసుమ వందన సమర్పణంతో సభ విజయవంతంగా ముగిసినది.

కడప జిల్లా ఎన్.జి.ఓ.ల సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

కడప, డిసెంబర్ 25—కడప జిల్లా ఎన్.జి.ఓ.ల సంఘం సర్వసభ్య సమావేశం జిలా అధ్యక్షులు శ్రీ వి. రాఘవులు అధ్యక్షతన ఈ నెల 15 వ తేదీ సాయంత్రం జరిగింది. సంయుక్త కార్యదర్శి శ్రీ ఎల్.ఎస్. లాంబర్ట్ వివేచక చదివారు.

వచ్చే సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ కర్రా రామమూర్తి, అసోసియేట్ ప్రెసిడెంట్: శ్రీ సి. పి. రత్నం, ఉపాధ్యక్షులు; శ్రీ సయ్యద్ రహమ్‌తుల్లా ప్రధాన కార్యదర్శి: శ్రీ కె. రాదయ్య, సంయుక్త కార్యదర్శి (ఆర్గనైజేషన్); శ్రీ కె. లాజరస్, సంయుక్త కార్యదర్శి (సాంస్కృతిక విభాగం); డాక్టర్ ఎస్. నారాయణ, అంతరంగిక కార్యదర్శి; శ్రీ ఎల్. ఎస్. లాంబర్ట్, కోశాధికారి: శ్రీ బి. సుబ్బారాయుడు.

వైకాల్యవర్గానికి సహాయపడే నిమిత్తం క్రిందివారిని నూతన అధ్యక్షులు నామినేట్ చేశారు;

శ్రీ ఎ. కనకయ్య (ప్రధాన కార్యదర్శి నెం. 2), శ్రీయుతులు ఎం. సుబ్బరామయ్య కె. లక్ష్మీనరసరాజు (సంయుక్త కార్యదర్శులు.)

ఆంధ్ర యూనివర్శిటీ పరీక్షల ఫలితాలు

వాల్తేరు, డిసెంబరు 25— ఆంధ్ర యూనివర్శిటీ 1968 డిసెంబరునెలలో నిర్వహించిన డిగ్రీ పరీక్షలకు, అప్లయిడ్ సైన్సు డిప్లొమా పరీక్షలో 7 వ నెంబరు అభ్యర్థి, అప్లయిడ్ సైన్సు డిప్లొమా పార్టు I పరీక్షలో 12 వ నెంబరు అభ్యర్థి మాత్రమే ఉత్తీర్ణులయ్యారని యూనివర్శిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రకటించారు.

భీమవరంలో డాక్టరు విఠలరావుకు సన్మానం

భీమవరం, డిసెంబరు 25— ఇటీవల స్థానిక

మార్క్సిస్టుపార్టీ పట్ల ఉగ్రవాదకమ్యూనిస్టుల నిరసన

అలెప్పీజిల్లాలో నల్ల జెండాలతో ప్రదర్శనలు

అలెప్పి డిసెంబర్ 25. కొచ్చిన్‌లో ఎని మిదవ అఖిలభారత మార్క్సిస్టుపార్టీ మహా సభ సందర్భంగా, అలెప్పీ జిల్లాలోని ఉగ్ర వాద కమ్యూనిస్టులు(నక్సలైట్స్) మొన్నటి నుంచి నిరసన వారం ను పాటిస్తున్నారు.

రోడ్ జంక్షన్‌లవద్ద నల్లజెండాలను ఏర్పాటు చేయడం జరిగిందని, "శ్రామిక వర్గాన్ని మోసం చేసే మార్క్సిస్టుల మహా సభను ఓడించండి, దూరో వర్గిల్లారి" అన్న నినాదాలుకల పోస్టర్లను కూడా అంటించడం జరిగిందని ఉగ్రవాద కమ్యూనిస్టుల సమన్వయ సంఘం కన్వీనర్ శ్రీ వి. కె. కరుణా కరన్ నిన్న పత్రికలవారికి చెప్పారు



హైదరాబాద్‌లో కార్మికుల విద్యాబోధనాధికారుల శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తున్న కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జె ఎల్. హఫీని, సభాధ్యక్షత వహించిన గవర్నర్ శ్రీ ఇందూభాయ్‌దేశాయ్‌ని చిత్రంలో చూడవచ్చు

'నక్సలైట్స్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం'

శ్రీ సుందరయ్య ఆరోపణ

కొచ్చిన్, డిసెంబర్ 25—దేశంలోని నక్సలైట్స్ కార్యకలాపాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం వున్నట్టు మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి పి. సుందరయ్య నిన్న ఆరోపించారు.

కేరళ మంత్రివర్గాన్ని పతనం కొనిం చడానికి "సాధనం"గా నక్సలైట్స్‌ను వినియోగించాలన్న కేంద్ర ప్రభుత్వం అభి ప్రాయాన్ని తాను అవగాహన చేసుకొన లేకపోతున్నానని పత్రికా గోష్ఠిలో శ్రీ సుందరయ్య పేర్కొన్నారు.

నక్సలైట్స్ కార్యకలాపాల విషయం పత్రికలు ఎందుకు అవగాహన చేసుకొన లేకపోతున్నదో తమకు అనూహ్యంగా వున్నదని శ్రీ సుందరయ్య చెప్పారు.

ఎస్. ఎస్. పి. ఎన్నికల ప్రణాళిక

భూమిశిస్తు రద్దుకు చర్యలు గైకొనగలమని వాగ్దానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 25— వచ్చే మధ్యంతరం ఎన్నికలు ముగిసిన తరువాత రాష్ట్రాలలోని కాంగ్రెసేతర మంత్రివర్గాలు చేరిన మొదటి రోజులలోగా భూమిశిస్తును రద్దుచేయడానికి, ఇంగ్లీషు వినియోగాన్ని రద్దు చేయడానికి "నిర్మాణాత్మకమైన చర్యలు" గైకొనగలమని సంయుక్త సోషలిస్టు పార్టీ ఎన్ను వాగ్దానం చేసింది.

ఎస్. ఎస్. పి. సెంట్రల్ పార్లమెంటరీ బోర్డు ఆమోదించిన ఎన్నికల ప్రణాళికను నేడు పత్రికలకు విడుదల చేశారు.

అవలాది ప్రజలకు కొత్త జీవనాన్ని ప్రసాదించే విధంగా కాంగ్రెసేతర పార్టీలలో సహకరించడానికి ఎస్. ఎస్ పి అంగీకరించినట్టు ఆ ప్రకటన తెలుపు చున్నది.

రైతులకు సహకార సంస్థల ద్వారా ఋణ సౌకర్యాలు

రాజ్యసభలో మంత్రి శ్రీ కె.సి. పంత్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 25— సహకార సంస్థల ద్వారా రైతులకు ఋణ సౌకర్యాలు ఇప్పుడు రు. 50 కోట్ల మేరకు లభ్యమౌతున్నట్టు ఆహార శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ నిన్న రాజ్యసభలో వివరించారు.

కొంతమంది రాజకీయవేత్తలు, ఎక్కువ ఆస్తి కలిగిన వ్యక్తులు రైతులపేరిట ఋణాలు పొందుతున్నారని, వాస్తవంగా రైతులకు ఋణాలు లభ్యంకావడంలేదని శ్రీ సీతారాం జైపురియా చేసిన ఆరోపణను శ్రీ పంత్ త్రోసిపుచ్చారు.

కొంత దుర్వినియోగం కావచ్చునని అయితే మొత్తం డబ్బు దుర్వినియోగం జరుగుతున్నదని, ఆరోపణను తాను అంగీకరించజాలనని ఆయన స్పష్టం చేశారు.

ఏడాదికి రెండు మిలియన్ల సైకిళ్లు

ఉత్పత్తికై గుడ్‌ఇయర్ కంపెనీకి లైసెన్స్ మంజూరు

బల్లాభ్‌గఢ్ (హరియానా) డిసెంబర్ 25. సంవత్సరానికి రెండు మిలియన్ల సైకిళ్లు టైర్లు ఉత్పత్తిచేసే నిమిత్తం గుడ్ ఇయర్ కంపెనీకి లైసెన్సు ఇవ్వబడింది

ఈ కంపెనీ వచ్చే సంవత్సరం ఆగస్టు నెలలోగా ఇక్కడ తన సూతన ఫ్యాక్టరీ భవన నిర్మాణం పూర్తికాగలదని భావిస్తున్నది

రాయచూర్ డిసెంబర్ 25—దేశంలో మొదటిదైనటువంటి వ్యవసాయ ఇంజనీరింగ్ సంస్థ ఏర్పాటుకి కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ మొన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీరాఘవరామం

ఆసియాప్రాంతం లాన్ టెన్నిస్‌పోటీలు

ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు పలువురు ఆటగాండ్ర చేరిక

కలకత్తా, డిసెంబర్ 25—ఆసియాలాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ప్రీ క్వార్టర్ ఫైనల్‌కు వివిధ ఆటగాండ్రు చేరారు.

ఉమేనియాకు చెందిన వయోరెల్ మార్టో భారతీయ జూనియర్ సింగిల్స్ ఛాంపియన్ శిమీనన్‌ను 6-4, 6-4, 6-1 స్కోరుతో ఓడించారు. ఈయన ఇప్పుడు ప్రీ క్వార్టర్ ఫైనల్‌లో ప్రేమజిత్‌లాల్‌తో ఆడవలసి వున్నది.

అమెరికా ఆటగాడు బిల్‌టమ్ భారతీయ జూనియర్ ఆటగాడు అజిత్‌లాల్‌ను 6-1, 6-4, 6-3 స్కోరుతో ఓడించారు.

గౌరవమిత్రా మారేడేవియల్‌ను, విన యధవన్‌ది. ఇరాన్‌కుచెందిన హుస్సేన్ అక్బారీని ఓడించి ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. ప్రేమజిత్‌లాల్, టి. కె. రామస్వామిహన్నాంను ఓడించారు. జైదీప్ ముఖర్జి ఉమేనియాకుచెందిన కోజ్జన్‌ను ఓడించారు.

మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో టిమ్‌తో ఆడేందుకు వాలుగవ రౌండ్‌లో మిసెస్ రత్నవాలేభట్. మిస్ రాధా అయ్యంగారిని 6-3, 6-1 స్కోరుతో ఓడించింది.

మిస్ సుసన్‌దాస్, మిసెస్ పుష్పనాయర్‌ను 6-1, 6-2 స్కోరుతో ఓడించింది

ఆసియా జూనియర్ ఛాంపియన్ అయిన గౌరవ మిత్రా శక్తివంతమైన సర్వీసుతో ఫ్రెంచ్ ఆటగాడు డేవియల్ మోరియన్‌ను 6-3 7-5, 7-5 స్కోరుతో ఓడించారు.

అంతర్విశ్వవిద్యాలయం ఉత్తర మండలం క్రికెట్ టోర్నమెంటు

కురుక్షేత్ర, డిసెంబర్ 25— అంతర్విశ్వవిద్యాలయ క్రికెట్ టోర్నమెంటు ఉత్తర మండలం పోటీలు నిన్న మొదటి రోజు ఆట ఆఖరయే సమయానికి కురుక్షేత్ర జట్టు మొదటిఇన్నింగ్స్‌లో ఆట పరిక్షేపణానికి 60 పరుగులు చేసింది. అంతకు ముందు జమ్మూ కాశ్మీర్ యూనివర్సిటీ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 240 పరుగులు చేసింది.

జమ్మూ కాశ్మీర్ జట్టులోని ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ కొద్ది పరుగులకే అవుట్ అయిపోగా మూడవ వికెటు పార్టనర్‌షిప్‌లో సాధించిన 108 పరుగుల స్కోరు పెరగడానికి సహాయపడింది ఏకైక వికెటుకు రణధీర్, మదన్ కలసి 82 పరుగులు చేశారు.

టీ విరామం తరువాత కురుక్షేత్ర బ్యాటింగ్ ప్రారంభించి ఎనిమిది పరుగులకే వికెటు పోగొట్టుకున్నది. జమ్మూ కాశ్మీర్ బౌలర్ అశోక్ మొత్తం 26 పరుగులకు అయిదు వికెటు పడగొట్టుకొన్నాడు

ఇంటర్ సర్వీస్ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25— ఇంటర్ సర్వీస్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు జనవరి ఒకటి నుంచి ఇక్కడ జరుగుతాయి ఈ పోటీలలో నాలుగు ఆర్మీ కమాండ్స్‌కు చెందిన జట్లు పాల్గొంటాయి

కలకత్తాలో యువకులకు ఫుట్‌బాల్‌లో కోచింగ్

కలకత్తా, డిసెంబర్ 25— బెంగాల్ రాష్ట్రంలోని యువక ఫుట్‌బాల్ ఆటగాండ్రకు శిక్షణ నిచ్చే నిమిత్తం బృహత్ ప్రాతిపదికపై ఒక కోచింగ్ పథకం ప్రారంభించే ఆలోచన వున్నట్టు తెలుస్తున్నది.

ఈ విషయంపై జూనియర్ ఫుట్‌బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులలో ఒకరయిన శ్రీ బి. ఎన్. దత్తా వివిధ కోచీలతో సంప్రతించినట్లు తెలుస్తున్నది.

పథకం తుదిమెరుగులు పూర్తి అయే లోపల ఫుట్‌బాల్ అసోసియేషన్, క్రీడా విమర్శకులు, జర్నలిస్టుల అభిప్రాయాలను సేకరించవలసి వుంది.

మానికొండలో స్టేట్ వాలీబాల్ పోటీలు

మానికొండ, డిసెంబర్ 25— మానికొండ యంగ్‌స్టర్స్‌క్లబ్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మానికొండ గ్రామంలో వచ్చే జనవరి 10, 11, 12వ తేదీలలో రాష్ట్ర స్థాయిలో వాలీబాల్ పోటీలు నిర్వహింపబడతాయి. పోటీలలో పాల్గొనగోరేవారు తమ ఎంట్రీలను జనవరి అయిదవ తేదీలోగా టోర్నమెంట్స్ ఆర్గనైజర్ శ్రీ నూరెడ్డి మధుసూదనరావు, కేరాఫ్ యంగ్‌స్టర్స్‌క్లబ్, మానికొండ పోస్టు కృష్ణాజిల్లా చిరునామాకు పంపాలి.

చింతలపూడిలో చెడుగుడు, బ్యాడ్మింటన్ పోటీలు

చింతలపూడి, డిసెంబరు 25— పశ్చిమ గోదావరిజిలా చింతలపూడిరవీంద్ర యంగ్‌మెన్స్ అసోసియేషన్‌వారిచే ఉచిత భోజన, వసతి సౌకర్యాలతో, వచ్చే నెల 12, 13, 14, 15 వ తేదీలలో జరుపనున్న చెడుగుడు, బాడ్మింటన్ ఆటల పోటీలలో పశ్చిమ గోదావరిజిల్లా, ఖమ్మం జిల్లా పదిరతాలూకా, కృష్ణాజిల్లా తిరువూరుతాలూకా తమటీముల పేర్లను జనవరి నాలుగవ తేదీలోపుగా ప్రెసిడెంటుకు అందేటట్టు పంపవలెనని, ఆరవ తేదీన డ్రా వేస్తారని తెలియజేశారు.

వెనుకబడిన తరగతుల సమస్యలు

ఎన్నో పరిష్కరించాలని శ్రీ కాకాని వెల్లడి

విజయవాడ, డిసెంబరు 25— వెనుకబడిన తరగతుల సమస్యలు పరిష్కరించబడవలసినవి ఇంకా ఎన్నో వున్నాయని, కార్యకర్తలు కృషి చేయాలని, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకట రత్నం ఉద్ఘాటించారు.

సమావేశానికి శ్రీ కాకాని అప్పారావు అధ్యక్షత వహించారు.

శ్రీ నంబూరి శ్రీనివాసరావు అకాల మరణానికి సానుభూతి తెలిపారు.

రానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలోపుగా వెనుకబడిన తరగతుల కమిటీ తన రిపోర్టులను అందచేయాలనితిరిగి వాతశాలలు తెరిచేనాటికి విద్యార్థులకు తగిన సహాయం అందేటట్టు చేయవలసినదిగా ముఖ్యమంత్రిని అర్థిస్తూ తీర్మానించారు.

గాంధిజీ వర్ధంతి సందర్భంగా జనవరి 31 వ తేదీన కాంగ్రెస్ సంస్థ అధ్యర్థన సమావేశాలు జరిపి ప్రచారం చేయాలని తీర్మానించారు.

తొర్రిగడ్డ పంపింగ్ స్కీముక్రింద పెనాల్టీల వసూలు

నిలిపివేయాలని ప్రభుత్వ ఉత్తరువు

('ఆంధ్రజ్యోతి' ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 25— వెంగళపూడికి చెందిన శ్రీ నీరుకొండ సత్యనారాయణ మూర్తి చేసిన విజ్ఞప్తి పరిశీలనగా, తొర్రిగడ్డ పంపింగ్ పథకం క్రింద రైతుల నుంచి పెనాల్టీల వసూలును నిలిపివేయాలని ప్రభుత్వం తూర్పు గోదావరిజిల్లా కలెక్టరుకు ఆదేశించింది.

అంతకుముందు శ్రీ సత్యనారాయణ మూర్తి, రెవిన్యూమంత్రిని కలుసుకొని, పరిస్థితిని వివరించారు.

ఆర్. యం. పి.ల ఉద్యోగ కాలం

నిర్నిబంధంగా పెంచాలని రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అభ్యర్థన

విజయవాడ, డిసెంబరు 25— హైదరాబాద్ ప్రభుత్వ అనుమతితో శిక్షణ పొందుతున్న రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్సుకు ముందుగా నీట్లు కేటాయించిన తదుపరి ఆర్. యం. పి.లకు స్థానాలు కలుగచేయాలని ఇటీవల ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్సు అసోసియేషన్ అత్యవసర కార్యవర్గ సభలో తీర్మానించారు.

ప్రభుత్వం ఆర్, ఎం. పి.ల కొరకు ప్రకటించు యోగ్యతల లిస్టులో ట్రయినింగ్ అయిన వారి యోగ్యతలను కూడ చేర్చవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

60 సంవత్సరాలు దాటిన డాక్టర్లను తొలగించక, వారి ఆరోగ్యం పరిశీలించి ఆ పదవిలో వుంచవలసినదిగా కోరుతూ తీర్మానించారు.

ప్రస్తుతం ఆర్, ఎం.పి.లవద్ద ప్రభుత్వం తీసుకొంటున్న అగ్రిమెంటు కాలం పూర్తి అయిన వెంటనే ఎట్టి నిబంధనలు విధించక వారి పదవీ కాలాన్ని పెంచి, ఆయా సంస్థలకు ఉత్తరవులు జారీచేయాలని కోరుతూ తీర్మానించారు.

జంటనగరాలలో కొత్త సిటీబస్సు సర్వీస్

హైదరాబాద్, డిసెంబరు 25 — రాష్ట్రపతి రోడ్డు రవాణా సంస్థ చార్మినార్ నుంచి మొఘాంజాహి మార్కెట్టు, రాష్ట్రపతి రోడ్డు ద్వారా సికింద్రాబాద్ స్టేషన్‌కు కొత్తగా ఒక సిటీబస్ సర్వీస్ (82) ను ప్రారంభించబోతున్నది. ఈ సర్వీసు డిసెంబర్ 31నుంచి ప్రారంభమవుతుంది.

జోర్డాన్ భూభాగంపై తిరిగి ఇజ్రాయెల్ విమానాల దాడులు

అమ్మాన్, డిసెంబర్ 25— ఉత్తర జోర్డాన్ లోయలోని అల్‌మన్షియా ప్రాంతంలో ఇజ్రాయెల్ విమానాలు దాడిచేసినవి.

ముస్లింల రంజాన్ పండుగ ముగిసిన తర్వాత ప్రప్రథమంగా ఇజ్రాయెల్ విమానాలు నిన్న జోర్డాన్ ప్రాంతంపై దాడి చేసినవి.

ఇజ్రాయెల్ టాంకులు, సైనికులు మన్షియా ప్రాంతంపై ముందుగా మరతుపాకులతో కాల్పులు జరిపి, 30 నిమిషాల తర్వాత నాల్గు ఇజ్రాయెల్ జెట్ విమానాలు, రాకెట్లు, బాంబులు వేసినట్టు జోర్డాన్ సైనిక ప్రతినిధి పేర్కొన్నారు.

ఈ దాడి స్థానిక కాలమానం ప్రకారం నిన్న ఉదయం 8.56 గంటలవరకు జరిగినట్టు ఆయన చెప్పారు.

ఇది ఇలా వుండగా, పాలస్తీనా విమోచన సంస్థ ఒక ప్రకటనచేస్తూ తాము ఇజ్రాయెల్ సైనికులపై జరిపిన దాడులలో 118 మంది ఇజ్రాయెల్ సైనికులు మరణించడమో, గాయపడడమో జరిగిందని పేర్కొన్నారు.

ఇజ్రాయెల్ ప్రధాని ప్రకటన

పశ్చిమ ఆసియాలో శాంతిస్థాపన విషయంపై ఒక ఒప్పందంపై సంతకాలు జరిగే వరకు తాము యుద్ధవిరమణ శేజీపై వుండగలమని, శాంతి ఒప్పందం జరిగినా ప్రస్తుతంవున్న సరిహద్దులలో కొద్దిమార్పులు మాత్రమే చేయగలమని ఇజ్రాయెల్ ప్రధాని ఎష్కోల్ నిన్న జెరూసలెమ్‌లో చెప్పారు.

విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ, శాంతి నెలకొనడానికి 20 సంవత్సరాలు పట్టినా, అప్పటివరకు తాము నిరీక్షింపగలమని ఆయన స్పష్టం చేశారు.

ఏదైనా ఒప్పందంజరిగినా కొద్దిమార్పులను అంగీకరించగలముకాని, 1967 లో యుద్ధం ప్రారంభమైనప్పటి ప్రాంతాలకు తరలిపోయే నపుంసకులేదని ఎష్కోల్ స్పష్టం చేశారు.

సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ అండ్రీ గ్రోమికో అరబ్ రిపబ్లిక్ సందర్శించి సమ్మతి శాంతియుత పరిష్కారానికి సహకరించు ఒప్పించడం విఫలులైనారని ఎష్కోల్ విమర్శించారు.

వాషింగ్టన్, డిసెంబర్ 25— వియత్నాంగ్ ఆంతియు విమోచన సమాఖ్యను వాస్తవ దృష్టిలో ఎదుర్కొనాలని మొన్న దక్షిణ వియత్నాం ఉపాధ్యక్షుడు గుయెన్ కావోకీ ప్రకటించారు.

ఆలిండియా ఇరిగేషన్ కమిషన్

రాజ్యసభలో కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 25— అలిండియా ఇరిగేషన్ కమిషన్‌ను త్వరలో విడమించడం జరగగలదని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె ఎల్. రావు నిన్న రాజ్యసభలో హామీ నిచ్చారు.

కమిషన్ ఏర్పాటుకు అనువైన సిబ్బందిని ఎన్నిక చేయడం ఇంతవరకు సాధ్యం కానందున ఇట్టి జాప్యం జరిగినట్టు శ్రీమతి లలితా రాజగోపాలన్‌కు డాక్టర్ కె. ఎల్. రావు తెలిపారు. కనీసం కొత్త సంవత్సరంలోనైనా కమిషన్ ఏర్పాటు చేయడం సాధ్యం కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.





Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2,
Editor : Narla Venkateswara Rao.